www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 46 బుధవారం, నవంబర్ 12, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

బాంబు దాడి నిందితులను

# వదలబోం

**భూటాన్ పర్యటనలో ప్రధాని మోదీ హెచ్చరిక**

**బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి**



2లో

ఆ ముగ్గురి కలయికతో

## అద్భుతమైన ప్రగతి

- ఇకనుంచి అంతా నన్ను మామా అని పిలవండి


- గుంటూరు జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్



తొలి అక్షరం/గుంటూరు,నవంబర్ 11: ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

## 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

- జగన్‌కు సిబిఐ కోర్టు ఆదేశం



హైదరాబాద్,నవంబర్11: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తి గత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న మోమోను జగన్ తరపు న్యాయవాది వెనిక్కి తీసుకున్నారు. కొంత సమయం ఇస్తే వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతారని చెప్పారు. ఇందుకోసం వారం రోజులు సమయం ఇవ్వాలని జగన్ తరపు న్యాయవాది కోరగా.. మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

**పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్**

**హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు**

**పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి**

**అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం**

**ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా..**

**పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,నవంబర్11: అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనా రాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొ న్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు మిగతా2లో...



## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

**ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ ఆశాభావం**


అమరావతి, నవంబర్ 11: సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్ధిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

**● తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం ● క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం ● పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా**



హైదరాబాద్,నవంబర్11: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల మిగతా2లో...



## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

**సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు**

**క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం**

**షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి**

**పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు**

హైదరాబాద్,నవంబర్11: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. మిగతా2లో...

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

**సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు**

**నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం**



నల్గొండ,నవంబర్11: నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కల గండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు మిగతా2లో...

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల

# బెదరింపులు

**మహిళ అని కూడా చూడకుండా హేళన**

**ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత**



హైదరాబాద్,నవంబర్11: జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో మిగతా2లో...

వరద బాధితులకు ప్రభుత్వం

# తక్షణ సాయం



**రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు**

హైదరాబాద్,నవంబర్11: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సునీత వ్యాఖ్యలు సత్యదూరం

- సానుభూతి పొందే ప్రయత్నం
- తిప్పికొట్టిన మంత్రి పొన్నం



హైదరాబాద్,నవంబర్11: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తు న్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించి నట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది.

## నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదరింపులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

న్యూఢిల్లీ, నవంబర్ 11: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## ఆ ముగ్గురి కలయికతో అద్భుతమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అని పిలుస్తారు.. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్ షెడ్ పథకం కింద రూ.1.20 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మొక్కలు నాటారు. బావిలో నుంచి స్వయంగా నీళ్లు తోడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక చాలా సంతోషం వేసిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారని తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పశువులకు తాగునీరు లభిస్తుందని అన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చన్నారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తానని మాటిచ్చారు. కేంద్రమంత్రి హోదా కంటే కూడా ప్రజలకు సేవ చేయడం కోసమే ఆంధ్రాకు వచ్చానని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రజా సేవను దైవ పూజగా భావిస్తానని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో నన్ను మామ అని అంటారని.. ఇకపై ఏపీ ప్రజలకు కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు.

## 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 21 వరకు న్యాయస్థానం సమయం ఇచ్చింది. యూరప్ పర్యటనకు వెళితే ఈ నెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలోనే సీబీఐ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటును 2. 5 కోట్ల మంది భక్తుల తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు

### హైదరాబాద్ సిటీ పోలీసులు.

**హైదరాబాద్ , క్రైమ్ బ్యూరో, నవంబర్ 11. (పీపుల్స్ న్యూస్ ) :** ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ సిటీ పోలీసులు మూడు కేసులను నమోదు చేయడం జరిగింది. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్ పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులను, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదయ్యాయి. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచిస్తున్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పొరపాటున కూడా కొన్ని రకాల చీరలు కొనకండి, ఎందుకు కొనకూడదో చెప్పిన ఎక్స్‌పర్ట్

చీరకట్టు మహిళలకు ప్రత్యేక అందాన్ని తీసుకువస్తుంది. అయితే, కొన్ని సార్లు డిజైన్, శైలి, ఫ్రాబ్రిక్ అంచనాలు తప్పితే చీర కట్టినా అందంగా కనిపించరు. కొన్ని రకాల చీరలు ధరిస్తే మహిళలకు సరైన లుక్ రాదు. ఎలాంటి చీరలు కొనకూడదో ప్రముఖ స్టైలిస్ట్ ఆషి వర్మ చెప్పారు. పూర్తి వివరాలపై ఓ లుక్కేద్దాం.మగువలకు చీరలంటే ఎంతో ఇష్టం. చీరకట్టులో మహిళల అందం రెట్టింపు అవుతుంది. భారతీయ మహిళల వార్డ్‌రోబ్‌లో చీరలే ఎక్కువ ఉంటాయి. శతాబ్దాలుగా చీరలు భాగమైనప్పటికీ.. కాలక్రమేణా వాటి శైలి, డిజైన్‌లో చాలా మార్పులు వచ్చాయి.చీరను మహిళలు ప్రత్యేక సందర్భాలు అంటే పండుగలు, వివాహాల్లో ఎక్కువగా ధరిస్తుంటారు. చీర ఫ్యాషన్ కాలక్రమేణా మారుతుంది. డిజైన్, శైలి, నమూనాల్లో మార్పులు. అందుకే ప్రస్తుత ట్రెండ్‌ల్ని ప్రతిబింబించే చీరను ఎంచుకోవడం ఎల్లప్పుడూ ఉత్తమం.అయితే, కొన్ని రకాల చీరల్ని పొరపాటున కూడా కొనొద్దని ఇమేజ్ కోచ్ అండ్ పర్సనల్ స్టైలిస్ట్ ఆషి వర్మ ఒక వీడియో పోస్ట్ చేశారు. ఎలాంటి చీరల్ని కొనకూడదో పంచుకున్నారు. పండుగ సీజన్ కోసం షాపింగ్ చేసేటప్పుడు మీరు ఈ విషయాలను గుర్తించుకోవాలి.రెండు విభిన్న రంగులు ఉన్న చీరల్ని కొనొద్దని ఆషి వర్మ చెబుతున్నారు. రెండు రంగులు ముఖ్యంగా అధిక కాంట్రాస్ట్ కలిపిన చీరను ధరించవద్దని ఆమె సలహా ఇస్తున్నారు. ఉదాహరణకు గులాబీ - ఊదా, పసుపు - నీలం కాంబినేషన్లను అవాయిడ్ చేయాలని సూచించారు. ఈ లుక్ చాలా పాతది అని ఆమె చెప్పుకొచ్చారు. ఇలాంటి చీరలు ధరించడం వల్ల మీ వాస్తవ ఎత్తు కంటే పొట్టిగా కనిపించే అవకాశం ఉందని ఆషి వర్మ తెలిపారు.రఫ్ఫల్స్ చీరలు ఒకప్పుడు చాలా ట్రెండీగా ఉండేవి. కానీ ఇప్పుడు ఈ లుక్ చాలా పాతదిగా మారిపోయింది. అవి గజిబిజిగా కనిపించేలా చేస్తాయి. మీ ఫిగర్‌ని బరువుగా అంటే ఫ్యాట్‌గా కనిపించేలా చేస్తాయని ఆషి వర్మ చెబుతున్నారు. బదులుగా జార్జెట్, షిఫాన్ వంటి ఫ్లోవీ ఫ్రాబ్రిక్లతో తయారు చేసిన సాధారణ చీరలను ఎంచుకోవాలని ఆమె సూచించారు. ఈ చీరలు సొగసైన, అందమైన రూపాన్ని అందిస్తాయి.స్టైలిస్ట్ ఆషి మాట్లాడుతూ.. గట్టి కాటన్ ఫ్యాబ్రిక్‌తో చేసిన చీరల్ని ధరించకూడదని చెబుతున్నారు. వాటిని డ్రేపింగ్ చేయడం, హ్యాండిల్ చేయడం సవాలుతో కూడుకున్న పని. అంతేకాకుండా చాలా సమయం తీసుకుంటుంది. ఇటువంటి ఎంపికలు రోజువారీ దుస్తులకు అనువైనవి కావు అని ఆషి వర్మ చెబుతున్నారు.అవి బయటి నుంచి ప్రత్యేకంగా ఆకట్టుకునేలా కనిపించవు. వీటికి బదులుగా మృదువైన చీరల్ని ఎంచుకోవాలని ఆమె సూచించారు. అవి సౌకర్యవంతంగా, సొగసైనవిగా ఉంటాయని ఆమె చెప్పారు. ఇక, చీరలు కొనేటప్పుడు పాటించాల్సిన చిట్కాలేంటో చుద్దాం.చీర కొనేటప్పుడు గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఫ్రాబ్రిక్. ఇది దాని అందాన్ని పెంచడమే కాకుండా సౌకర్యాన్ని కూడా నిర్ధారిస్తుంది. సీజన్ ఆధారంగా ఫ్రాబ్రిక్‌ను ఎంచుకోవాలి. శీతాకాలంలో వెల్వెట్ లేదా ఉన్ని-మిశ్రమ చీరలను ధరించవచ్చు. వేసవిలో, కాటన్ చీరలను ఎంచుకోండి. ప్రత్యేక సందర్భాలలో పట్టు, జార్జెట్, క్రేప్ లేదా షిఫాన్‌తో చేసిన చీరలు అనువైనవి.చీర డిజైన్ సందర్భం, మీ ప్రాధాన్యతలను బట్టి ఉంటుంది. భారీగా ఎంబ్రాయిడరీ చేసిన చీర పెళ్లికి లేదా సాంప్రదాయ సందర్భానికి సరైంది. రోజువారీ కోసం సరళమైన, మృదువైన డిజైన్‌తో చీరను ఎంచుకోవచ్చు. చీర డిజైన్ ట్రెండ్‌లకు అనుగుణంగా ఉండాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. చీర డిజైన్‌లు మీ లుక్‌ను మెరుగుపరుస్తాయి.చీర యొక్క బోర్డర్ మొత్తం లుక్‌ని ప్రత్యేకంగా చేస్తుంది. మీరు సాంప్రదాయ లేదా రాజరికపు లుక్ కోసం చూస్తున్నట్లయితే, మందపాటి బంగారు లేదా వెండి బార్డర్ ఉన్న చీరను ఎంచుకోండి. అయితే సరళమైన, సొగసైన లుక్ కోసం చూస్తున్నట్లయితే.. సన్నని, మృదువైన బార్డర్ ఉన్న చీరను ఎంచుకోండి. సరైన బార్డర్‌ను ఎంచుకోవడం వల్ల మొత్తం లుక్‌ని మార్చవచ్చు.

## సీజన్‌లో వచ్చే సీతాఫలాల్ని అస్సలు మిస్ చేసుకోవద్దు, తింటే గుండె, జీర్ణ సమస్యలే కాదు మరెన్నో దూరం



సీజనల్ పండ్లు తీసుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయి. అందులోని గుణాలు ఆయా సీజన్‌లో వచ్చే హెల్త్ ప్రాబ్లమ్స్ దూరమవుతాయి. కాబట్టి, కచ్చితంగా సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. అలాంటి వాటిలో సీతాఫలాలు కూడా ఒకటి. శీతాకాలంలో వచ్చే సీతాఫలాలు తింటే అందులోని గుణాలు చాలా సమస్యల్ని దూరం చేస్తాయి. అందుకే, డాక్టర్స్, హెల్త్ ఎక్స్‌పర్ట్స్ ఏ సీజన్‌లో వచ్చే ఆయా పండ్లని కచ్చితంగా తీసుకోవాలని చెబుతారు. ఆ నేపథ్యంలోనే ఈ చలికాలంలో వచ్చే సీతాఫలాలు ఎందుకు తినాలో తెలుసుకోండి.సీతాఫలాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, ఫైబర్, నేచురల్ ఎనర్జీ బూస్టర్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి గుణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని బలంగా చేసి సీజనల్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడమే కాకుండా సీతాఫలాలు చాలా హెల్త్ ప్రాబ్లమ్స్‌కి చెక్ పెడతాయి. ముఖ్యంగా, ఇవి తినడానికి ఎంత రుచిగా ఉంటాయో అంతకు మించిన ఆరోగ్యం కూడా. సంవత్సరం మొత్తం మామిడిపండ్ల కోసం ఎంత మంది ఎదురుచూస్తారో.. సీతాఫలాలకోసం కూడా అలానే ఎదురుచూస్తారు. అసలు వీటిని మన డైట్‌లో యాడ్ చేస్తే దూరమయ్యే సమస్యలు అన్ని ఇన్నీ కావు. అవి ఏవంటేసీతాఫలాల్లో ఎక్కువగా మెగ్నీషియం, పొటాషియం కంటెంట్ ఉంటుంది. ఇవి రెండు బీపిని తగ్గించి గుండె పనితీరుని మెరుగ్గా చేస్తాయి. దీంతో గుండె సమస్యల ప్రమాదం తగ్గుతుంది. ఇందులోని విటమిన్ సి కారణంగా ఇమ్యూనిటీ బలంగా మారడమే కాకుండా చర్మ ఆరోగ్యం కూడా మెరగవుతుంది. అంతేకాదు, ఇందులోని గుణాలు కొన్ని రకాల క్యాన్సర్స్‌ని దూరం చేస్తాయని చెబుతారు.సీతాఫలాల్లో పుష్కలంగా ఫైబర్ ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి. మలద్ధకం, అసిడిటీ, గ్యాస్ తగ్గుతాయి. అంతేకాదు. ఇందులోని ఫైబర్ కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఎక్కువ కేలరీలు తీసుకోకుండా ఉంటారు. దీంతో బరువు పెరుగతామన్న భయం కడా ఉండదు.చాలా మందికి తిన్న వెంటనే లేదా, నార్మల్‌గానే స్వీట్స్ తినాలనే కోరిక ఉంటుంది. అలాంటి వారు సీతాఫలాల్ని తింటే చాలా వరకూ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఇందులోని తీపి గుణం మనకి ఆ క్రేవింగ్స్ లేకుండా చేస్తాయి. దీంతో పాటు కేలరీలు తక్కువగా తీసుకుని బరువు తగ్గాలనుకునేవారు ఈ పండుని తినొచ్చు. దీంతో పాటు పీసీఓఎస్ వంటి సమస్యల్ని కడా సీతాఫలాలు దూరం చేస్తాయి.సీతాఫలాల్లో ఎక్కువగా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడడమే కాకుండా ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. సీజన్‌లో వచ్చే సీజనల్ ఫలాలతో సీజనల్ ప్రాబ్లమ్స్ అయిన డెంగ్యూ, మలేరియా వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు. ఇందులో బి6 విటమిన్ ఉంటుంది. ఇది సెరటోనిన్, డోపమైన్స్‌ని రిలీజ్ చేసి డిప్రెషన్, ఆందోళనల్ని తగ్గిస్తుంది. ఈ కారణంగా మానసిక సమస్యల్ని తగ్గించుకోవచ్చు.సీతాఫలాల్లో కాల్షియం, మెగ్నీషియంలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఎముకల్ని బలంగా చేస్తాయి. వయసు తాలుకూ వచ్చే బలహీనమైన ఎముకలు, ఎముకల సమస్యలు, బోన్స్ విరిగిపోవడం ఇతర సమస్యలు సీతాఫలాలు తినడం వల్ల తగ్గుతాయి. ముఖ్యంగా వీటిని తినడం వల్ల అప్పటికప్పుడు ఎనర్జీగా ఫీల్ అవుతారు.

## కఠినమైన చట్టాలు వచ్చిన మహిళలకు రక్షణ లేకపాయే..!

**-మొగుళ్ళపల్లి మండలంలో దారుణం**
**-బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న మహిళా వీడియో తీసిన యువకుడు**
**-అసభ్యంగా ప్రవర్తిస్తున్న నిందితుడిని గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత**
**-పోలీసుల అదుపులో నిందితుడు**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 11(పీపుల్స్ న్యూస్):** దేశంలో, రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం ఎన్నో కఠినమైన చట్టాలు తెచ్చినప్పటికీ మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోతుంది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా..వావి వరుసలు మరిచి..సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న కొందరు దుర్మార్గుల వల్ల..ఆడపిల్లల భద్రతకు, భవిష్యత్తుకు రక్షణ కరువవుతుంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులకు ఇలాంటి సంఘటనలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దుర్మార్గులుగా మారుతున్న వ్యక్తులు మన చట్టంలోని లోసుగులను వినియోగించుకుంటూ..యథేచ్ఛగా బయట తిరుగుతూ..ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో మొగుళ్ళపల్లి మండలంలో ఒక దారుణం చోటు చేసుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఒక గ్రామంలో స్నానం చేస్తున్న మహిళా ఇంట్లోకి చొరబడి ఆమె బాత్ రూమ్ లో స్నానం చేస్తుండగా వీడియో తీసి..అసభ్యంగా ప్రవర్తించిన శ్రీపతి దిలీప్ అనే యువకుడిని గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసి..పోలీసులకు అప్పగించారు. బాధితు రాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపారు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలకలం రేపింది. కాగా నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యభిచార గృహంపై దాడులు

### 5 గురు విదేశీయులను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు.




**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 11, (పీపుల్స్ న్యూస్ ) :** గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న 5 గురు విదేశీయులను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..... మియాపూర్ పోలీస్ స్టేషన్ పరి ధిలోని న్యూ హఫీస్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారని విశ్వస నీయ సమాచారం మేరకు ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్కడ తనిఖీ చేయ గా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశం లోని మొన్రోవియా సిటీ కి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితోపాటు కెన్య దేశానికి చెందిన ఇద్దరు మహిళలు ఉగాండా దేశానికి చెందిన ఇద్దరు మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హోం కు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వెంట ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతోంది









### హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్.

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 11, (పీపుల్స్ న్యూస్ ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతోందని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. ఐసీసీసీ నుంచి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సరళిని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ పరిశీలించారు. డ్రోన్స్ ద్వారా పోలింగ్ స్టేషన్ల వద్ద పరిస్థితిని వీక్షించారు.ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్ మాట్లా డుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 900 సీసీటీవీ కెమెరాల ద్వారా పోలింగ్ స్టేషన్లను ఐసీసీసీ నుండి రియల్‌టైమ్ మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఈ ఎన్నికకు డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మొత్తం 150 డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి.







**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 11, (పీపుల్స్ న్యూస్ ) :** ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ సరళిని ఆయన పకడ్బందీగా పర్యవేక్షించారు. మంగళవారం సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని శాస్త్రి నగర్, బంజారా నగర్, ఛత్రపతి శివాజీ నగర్, ఓల్డ్ సుల్తాన్పూర్, ప్రేమ్ నగర్ లలో ఉన్న పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా సైబరాబాద్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు అమర్చిన 19 సీసీటీవీల ద్వారా రియల్ టైమ్ లొకేషన్ వ్యవస్థతో ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి పనితీరును సీపీ మొహంతి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సీపీ మొహంతి మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో కొత్త సవాళ్లు ఎదురవు తాయని అన్నారు. ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలు, సిబ్బంది డిప్లాయ్ మెంట్, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై కృషి చేసిన సంబంధిత అధికారులను ఆయన అభినందించారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను సీపీ ఆదేశించారు. నివాసాలలో, హోటళ్లు, లాడ్జీలలో స్థానికేతరులు బస చేయకుండా చూడాలన్నారు. అధికారులతో మాట్లాడుతూ సీపీ మొహంతి పలు అంశాల గురించి వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించ ుకునేలా స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు కోసం భద్రత కల్పించాలని ఉద్ఘాటించారు. ఈ విధమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అవు తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ పర్యవేక్షణలో సీపీ అవినాష్ మొహంతి వెంట బాలానగర్ ఇంచార్జ్ డీసీపీ కోటి రెడ్డి, అడిషనల్ డీసీపీ (ఎస్బి) రవి కుమార్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సనత్ నగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా వీటిని తినండి.. అధిక బరువు సులభంగా తగ్గుతారు..

అధిక బరువును తగ్గించుకోవడం చాలా కష్టమైన పని అన్న విషయం అందరికీ తెలిసిందే. బరువు తగ్గేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. నిత్యం వ్యాయామం చేయడం, యోగా, జిమ్ చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం వంటివి చేస్తుంటారు. అయితే బరువు తగ్గాలని చెప్పి కొందరు బ్రేక్ ఫాస్ట్ మానేస్తుంటారు. కానీ అలా చేయకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే బరువు తగ్గేందుకు గాను ఉదయం బ్రేక్ ఫాస్ట్ మానేయడం వల్ల రోజులో మిగిలిన సమయాల్లో ఉదయం కన్నా ఎక్కువ ఆహారం తింటారని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల బరువు తగ్గకపోగా బరువు ఇంకా పెరిగే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం ఎట్టి పరిస్థితిలోనూ బ్రేక్ ఫాస్ట్‌ను మానేయకూడదని సూచిస్తున్నారు. అయితే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో కొన్ని రకాల ఆహారాలను చేర్చుకుంటే దాంతో బరువు చాలా తేలిగ్గా తగ్గవచ్చని చెబుతున్నారు.కొవ్వులు, ప్రోటీన్లు..ఉదయం మనం తినే ఆహారంలో పిండి పదార్థాలు తక్కువగా, కొవ్వులు, ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. దీని వల్ల శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రెండూ లభిస్తాయి. బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ప్రోటీన్లు ఉండే ఆహారాలను అధిక మొత్తంలో తీసుకుంటే బరువు తగ్గే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక బ్రేక్ ఫాస్ట్‌లో ప్రోటీన్లు ఉండే ఆహారాలను అధికంగా తినాల్సి ఉంటుంది. ప్రోటీన్లు జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. పైగా ప్రోటీన్లను జీర్ణం చేసేందుకు శరీరం క్యాలరీలను ఖర్చు చేయాల్సి వస్తుంది. దీని వల్ల కూడా బరువు తగ్గుతారు.ప్రోటీన్లు సమృద్ధిగా..ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను ఉదయం తింటే ఎంతో మేలు జరుగుతుంది. చికెన్, మటన్, చేపలు, పప్పు దినుసులు వంటి ఆహారాలను తింటే ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. నల్ల శనగలు, బీన్స్, పచ్చి బఠానీలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లోనూ ప్రోటీన్లుస సమృద్ధిగా ఉంటాయి.అలాగే కోడిగుడ్లు, అవకాడో, పీనట్ బటర్, బాదం పప్పు,యాపిల్స్,అరటి పండ్లు, ద్రాక్ష, బెర్రీలు, చిలగడ దుంపలు, బ్రోకలీ,పాలకూర, మిరియాలు,వాల్ నట్స్, దాల్చిన చెక్క, అల్లం, అవిసె గింజలు, కొబ్బరినూనె వంటి ఆహారాలను ఉదయం తీసుకోవడం వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇవన్నీ కడుపు నిండిన భావనను కలగజేస్తాయి. శరీరంలోని కొవ్వును కరిగిస్తాయి. దీంతో అధిక బరువు తగ్గుతారు. కోడిగుడ్లు..బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా కోడిగుడ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఒకటి లేదా రెండు కోడిగుడ్లను ఉడకబెట్టి తినవచ్చు. లేదా కూరగాయలతో కలిపి ఆమ్లెట్ వేసి తినవచ్చు. ఉదయం పెరుగును తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పనీర్‌ను కూడా తీసుకోవచ్చు. సోయా టోఫు, ఓట్ మీల్, కినోవా వంటి ఆహారాలను కూడా ఉదయం తీసుకోవచ్చు. ఇవన్నీ సంక్లిష్టమైన పిండి పదార్థాలను, ప్రోటీన్లు, ఫైబర్‌ను అందిస్తాయి. ఇవి బరువు తగ్గేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. అలాగే పెరుగులో బ్లూ బెర్రీలు, రాస్ప్ బెర్రీలు, బ్లాక్ బెర్రీలు, చెర్రీలను కలిపి తినవచ్చు. అవకాడోలు, కోడిగుడ్లను కలిపి తీసుకోవచ్చు. పాలకూర జ్యూస్ తాగవచ్చు.లేదా కోడిగుడ్లతో కలిపి వండి తినవచ్చు.

# స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లోనే తిరుగుతున్నారు



**జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్ల భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు.పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉంది.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవ ర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై కేసు నమోదు



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్‌లపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, మాలోత్ రాందాస్‌తో పాటు ఎమ్మెల్సీ శంకర్ పోలింగ్ బూత్‌కు రావడంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఓటర్లను ప్రభావితం చేసేలా తిరుగుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.స్థానికేతరులైన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు నియోజకవర్గంలో యథేచ్ఛగా తిరుగుతున్నారు. అధికార కాంగ్రెస్‌కి మద్దతుగా పోలీసులు పనిచేస్తున్నారని మాగంటి సునీత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు..బోరబండలో పలు పోలింగ్ స్టేషన్ల వద్ద కరపత్రాలతో బీఆర్ఎస్ నేతలే ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫొటోలతో ప్రచారం చేస్తున్నారంటూ పోలీసులకు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు కాంగ్రెస్ నేతలు.కాంగ్రెస్ నేతలకు మాగంటి సునీత వార్నింగ్‌బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేసిన, బెదిరించిన ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలను మాగంటి సునీత హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ అక్రమాలకు తెరతీశారు. రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌డీపీ హోటల్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ తన అనుచరులతో హల్‌చల్ చేశారు. మరో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పెత్తనం చలాయిం చారు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ వద్ద సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి భర్త మట్టా దయానంద్ ఉన్నారు. ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల ఐలయ్య.. రహమత్ నగర్ పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొ ని ఓటర్లతో మాట్లాడారు. దీంతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

# దుర్గం చెరువులో అక్రమ పార్కింగ్ పేదలకో నీతి పెద్దలకో నీతా హైడ్రా అధికారులపై అనుమానాలు



**కొండాపూర్ :** చెరువుల్లో ఇండ్లను నిర్మించుకున్నారంటూ కూల్చివేస్తున్న హైడ్రా అధికారుల కు ఏకంగా చెరువులోని అక్రమ పార్కింగ్‌ను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.ఐటీకి కేరాఫ్‌గా, పర్యాటకానికి పేరొందిన దుర్గం చెరువులో అక్రమంగా మట్టి నింపి, వందలాది ప్రైవేట్ బస్సులనుకొంతకాలంగా పార్కింగ్ చేస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలపై విరుచుకుపడుతున్న హైడ్రా సైతం అటుగా చూడకపోవడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే అక్రమ పార్కింగ్ కొనసాగుతుందా అన్న ఆరోపణలు వినబడుతున్నాయి.గత ప్రభుత్వ హయాంలో చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే.. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం దుర్గం చెరువు అభివృద్ధిని గాలికొదిలేసింది. డ్రైనేజీ మురుగు నీరు చేరుతుండడడంతో వాకర్స్, సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే చెరువులోని నీటిలో ఆక్సిజన్ లెవెల్స్ పూర్తిగా తగ్గిపోవడంతో చేపలు చనిపోయాయి. దీనిపై సోషల్ మీడియా వేదికగా అధికారులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పోయిందిపార్కింగ్ పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాం : ఇరిగేషన్ ఈఈదుర్గం చెరువులో అక్రమ పార్కింగ్ పై ఫిర్యాదు అందిందని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దీనిపై నాలుగు రోజుల క్రితం శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశాం. వెంటనే అక్రమ పార్కింగ్ కు పాల్పడుతున్న వారిపై తగు చర్యలు తీసుకుంటాం. చెరువులోని మట్టిని తొలగించి, అభివృద్ధిలోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# ఆరోపణలు, విమర్శలతో ప్రశాంతంగా జూబ్లీహిల్స్ పోలింగ్ ఈసీకి అధికార, విపక్షాల ఫిర్యాదు




**జూబ్లీహిల్స్ :** ఎన్నికను అటు అధికార పార్టీ.. ఇటు విపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలింగ్ సందర్భంగా పలుచోట్ల పార్టీల మధ్య గొడవలు జరిగాయి. మరోవైపు ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గొడవలకు దిగడంతో పాటు స్థానికేతరులను ప్రచారం కోసం తిప్పుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల సంఘానికి కంప్లైంట్ చేసింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పాటు ఆ పార్టీ కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో కోరింది కాంగ్రెస్ పార్టీ.అటు బీఆర్ఎస్ నేతలు కూడా కాంగ్రెస్‌పై ఈసీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గంలో తిరుగుతూ ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని కంప్లైంట్‌లో ఆరోపించింది బీఆర్ఎస్. జూబ్లీహిల్స్‌లో గెలుపు కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు దిగజారి ప్రవర్తిస్తున్నారు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు..పోలింగ్ స్లిప్పులు పట్టుకొని నోట్ల కట్టలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు..ఈ ప్రవర్తనతో కాంగ్రెస్ తన ఓటమిని ఒప్పుకుందని చెప్పారు.జూబ్లీహిల్స్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరుగుతోందని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఓటేయకపోతే బయట తిరగనివ్వం అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని.. నియోజకవర్గంలో రౌడీషీటర్లు తిరుగుతున్నారని ఆమె ఆరోపించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, ఎమ్మెల్యేలకు ఇక్కడ పనేంటి అని సునీత ప్రశ్నించారు. అయితే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోప ణలు చేస్తున్నారన్నారు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్. ఈసీ నిబంధనల ప్రకారమే తమ పార్టీ నేతలు నడుచు కుంటు న్నారని..తమ పార్టీ నేతలు ఎవరూ నియోజకవర్గంలో లేరని చెప్పారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నా కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని. దొంగ ఓట్లు వేస్తున్నా కూడా అధికారులు చర్యలు తీసుకో వడం లేదని ఆరోపించారు.పోలింగ్ సందర్భంగా పలుచోట్ల పరస్పరం ఘర్షణకు దిగారు మూడు పార్టీల కార్యకర్తలు. బోరబండ స్వరాజ్ నగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల మధ్య వివాదం చెలరేగింది. కార్పొరేటర్ ఫసియుద్దీన్ తమపై దాడి చేశారంటూ ఆందోళనకు దిగారు బీఆర్ఎస్ కార్యకర్తలు. దీంతో అక్కడికి చేరుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను అడ్డుకున్నారు పోలీసులు.ఇక వెంగళరావు నగర్ పోలింగ్ బూత్ నెంబర్ 120 దగ్గర ఓటర్లకు బీఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచుతున్నారంటూ గొడవకు దిగారు కాంగ్రెస్ కార్యకర్తలు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇదే ఏరియాలో సత్తుపల్లి భర్త దయానంద్‌పై ఆర్వోకి ఫిర్యాదు చేశారు నేతలు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ దగ్గర ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించించింది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఏజెంట్లను బూత్‌లోకి పంపి తనను అడ్డుకున్నారంటూ షేక్‌పేట్ డివిజన్‌లో పోలీసులతో వాగ్వాదానికి దిగారు కాంగ్రెస్ నేత సత్యనారాయణ. కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడితో పాటు పోలీసులు సత్యనారాయణకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

# రేవంత్ రెడ్డి రౌడీయిజానికి మచ్చుతునక ఈ ఉప ఎన్నిక



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి రౌడీయిజానికి మచ్చుతునన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక అని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మంత్రులంతా తిరిగారు. దుర్మార్గమైన రీతిలో ఎన్నికలు నిర్వహించారు అని ఆయన అన్నారు. తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతతో పాటు ఆమె పిల్లలను బెదిరించారు. 139 డ్రోన్లు పెట్టామన్నారు.. సందు సందులో గూండాలున్నారు. అయినా కూడా యువకులు, మహిళలు భారీగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లో రాయలసీమ, బీహార్ మాదిరిగా అరాచకం జరిగింది. ఈ ఎన్నికలో విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేశారు. లక్ష మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డబ్బు వద్దన్న ఓటర్లను బెదిరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఉందా..? లేదా..? 20 సార్లు ఫిర్యాదు చేస్తే ఈసీ స్పందించలేదు. మంత్రులందరూ ఎలక్షన్ రూల్స్‌ను ఉల్లంఘించారు అని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు.రాత్రికి రాత్రే వందల మంది దొంగ ఓటర్లను తీసుకొచ్చారు. బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు. బీఆర్ఎస్ నేతలను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఇటువంటి ఎన్నిక గతంలో ఎన్నడూ చూడలేదు. రేవంత్ రెడ్డికి ప్రజల మీద నమ్మకం పోయింది. ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేశాడు. తెలంగాణలో రౌడీయిజం చూపించబోతున్నారు. ఎలక్షన్ కమిషన్ గుడ్డి గుర్రంలా తయారైంది. ఆధారాలతో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. డీజీపీ, సీపీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా మారారు. స్థానికేతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుతున్నారని చెప్పినా పట్టించుకోలేదు. పారామౌంట్ కాలనీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే టేబుల్స్ తీసేశారు. ఒక్క కాంగ్రెస్ నేతపైన అయినా దాడి జరిగిందా..? తప్పుడు ఐడీ కార్డులతో వస్తున్నారు చెక్ చేయమన్నా స్పందన లేదు. పోలింగ్ బూతుల్లో బీఆర్ఎస్ ఏజెంట్లను సైతం బెదిరించారు. బీఆర్ఎస్ నేతలపై అడుగడుగునా దాడులు జరిగాయి. బిర్యాని పొట్లాల్లో డబ్బులు పెట్టి ఇస్తున్నారని చెప్పినా పట్టించుకోలేదు. ఒక్కరి మీదైనా చర్యలు తీసుకొమ్మని సుదర్శన్ రెడ్డిని బతిమిలాడిన కూడా స్పందించలేదని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.

# తుఫాను బాధితులకు తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు విడుదల



**హైదరాబాద్, నవంబర్ 11:** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఈరోజు (మంగళవారం) ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు.కాగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# ఉగ్రవాది మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు




**హైదరాబాద్:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది.సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది.మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మొయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# సూర్యాపేటలో భద్రతా సిబ్బంది విస్తృత తనిఖీలు




**సూర్యాపేట టౌన్, నవంబర్ 11 :** దేశ రాజధాని నగరం ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన నేపథ్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది మంగళవారం సూర్యాపేట పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ తనిఖీలు చేశారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్ ప్రాంగణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టింది. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు, బస్సులు, ప్రయాణికుల లగేజీ, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నివారణ కోసం విస్తృతమైన తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ వ్యక్తులకు, అనుమానితులకు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దని నిర్వాహకులకు సూచించారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు




**హైదరాబాద్ :** గత నెలరోజులుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా, భయభ్రాంతులకు గురిచేసినా, బయటకు వచ్చి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## స్థానికులపైకి దూసుకెళ్లిన లారీ స్పాట్‌లోనే



**నెల్లూరు, నవంబర్ 11:** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. (మంగళవారం) నగరంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద జాతీయ రహదారిపై చేపల లోడ్‌తో వెళ్తున్న కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన లారీ స్థానికులపై దూసుకెళ్లింది. అలాగే టాటా ఏస్ వాహనం, మూడు బైకులు ఢీ కొట్టిన లారీ ఆపై చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా... ప్రమాదం జరిగిన ప్రాంతంలో వాహనాలు చాలా నెమ్మదిగా నడపాల్సి ఉంటుంది. అక్కడ కొన్ని ఇండికేషన్స్ కూడా ఉంటాయి. అయితే ఇవేమీ పాటించుకోకుండా చెన్నై నుంచి కలకత్తా వైపు వెళ్తున్న ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చింది. రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారి పైకి వెళ్లింది. ఎప్పుడూ చాలా రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోవడంతో పాటు పలువురు గాయపడటం పలువురిని తీవ్రంగా కలిచివేసింది. ప్రస్తుతం క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స జరుగుతోంది. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది.

## త్వరలోనే ఏపీకి మరిన్ని పరిశ్రమలు



**అనంతపురం, నవంబర్ 11:** యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సిరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు.గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోం దన్నారు.భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవుపలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామ న్నారు. విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సిట్ దూకుడు




**తిరుపతి, నవంబరు11:** తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ నేపథ్యంలో టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారణకు (మంగళవారం) పిలిచింది. సిట్ విచార ణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. కొన్ని గంటలుగా ధర్మారెడ్డిని సీబీఐ డీఐజీ విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈరోజు సాయంత్రం వరకు ధర్మారెడ్డిని విచారించనున్నారు సిట్ అధికారులు.(బుధవారం) కూడా ధర్మారెడ్డిని విచారించే అవకాశాలు ఉన్నాయి. అయితే, సిట్ విచారణ నుంచి బయటకు వెళ్లారు ధర్మారెడ్డి. ఈ నేపథ్యంలోనే మీడియాతో మాట్లాడటానికి ఆయన వచ్చారు. ఆ సమయంలో ధర్మారెడ్డికి శ్రీవారి లడ్డూ ఇచ్చేందుకు ప్రయత్నించారు జనసేన నేత కిరణ్ రాయల్. అయితే, కిరణ్ రాయల్ శ్రీవారి లడ్డూని ధర్మారెడ్డికి ఇచ్చే ప్రయత్నం చేయగా లడ్డూ తీసుకోకుండా అక్కడ నుంచి ఆయన వెళ్లినట్లు సమాచారం.సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారుల నోటీసులుమరోవైపు.. కల్తీ నెయ్యి కేసులో విచారణకు హాజరు కావాలని టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 13వ తేదీన లేకపోతే 15వ తేదీన హాజరవుతానని సమాధానం ఇచ్చారు సుబ్బారెడ్డి. తాను లక్నోకు వెళ్తున్నందున 15వ తేదీన విచారణకు హాజరవుతానని సుబ్బారెడ్డి సమాచారం ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.

## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి :** తిరుచానూరు పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి ఉదయం 6.00 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు.ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు.పరదాలు బహుకరణ.. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్ రెడ్డి ప్రతినిధులు అమ్మవారి ఆలయంలో మంగళవారం 7 పరదాలను, తిరుపతికి చెందిన మణి 3 పరదాలను డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామికి దాతలు అందజేశారు. అమ్మవారి గర్భాలయంలో పరదాలను అలంకరించనున్నారు.

## జగన్ హయాంలో విధ్వంస విధానాలతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయి



**ప్రకాశం, నవంబరు11 :** క్వాంటం కంప్యూటర్స్‌ని అమరావతికి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడువ్యాఖ్యానించారు. క్వాంటం కంప్యూటర్స్ జనవరి లో ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ఏపీ బ్రాండ్‌ని బిల్ట్ చేస్తామని పేర్కొన్నారు. ఇష్టపడి స్మార్ట్‌గా పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతు ందని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో యువత భాగస్వాములు అవుతారని స్పష్టం చేశారు. (మంగళవారం) ప్రకాశం జిల్లాలోని లింగన్నపాలెంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. జగన్ హయాంలో విధ్వంస విధానాలతో పరిశ్రమలు వెనక్కి వెళ్లాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ప్రజా వేదిక కూల్చడంతో ప్రారంభమైన విధ్వంసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిందని ఆక్షేపించారు.కనిగిరి కనకపట్నం అవుతుందని బ్రహ్మంగారు చెప్పారని గుర్తుచేశారు. కనిగిరి కనకపట్నం కావడానికి ఎంతోకాలం పట్టదని తెలిపారు. మెంథా తుఫానులో సమర్థవంతంగా పనిచేశామని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమష్టిగా పనిచేశారని ప్రశంసించారు. మెంథా తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు చేపట్టామని నొక్కిచెప్పారు. చదువుకుంటున్న విద్యార్థులకు చదువులు పూర్తయ్యేలోపు స్థానికంగా ఉపాధి కల్పించే బాధ్యత తనదని ఉద్ఘాటించారు. 1987 ప్రాంతాల్లో అందరికీ ఉద్యోగాలు ఇస్తామని కొంతమంది రాజకీయ నేతలు చెప్పేవారని...కానీ తాను మాత్రం ఇంటికొక వ్యాపారవేత్తని తయారు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేశానని తెలిపారు. తాను చేసిన పనులే సాక్ష్యాలుగా ఉన్నాయని స్పష్టం చేశారు. 25 ఏళ్ల క్రితం తాను అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తే హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని నొక్కిచెప్పారు. 17 నెలల నుంచి భిన్నమైన పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఏపీలో పని చేస్తోందని వెల్లడించారు. చాలా సుడిగుండాల నడుమ తాము పని చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.రెవెన్యూ సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని భరోసా కల్పిం చారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ ఉండాలనేది తన లక్ష్యమని ఉద్ఘాటించారు.వ్యవస్థాపకుల రుణాలకు ప్రభుత్వా లు గ్యారెంటీ ఇస్తున్నాయని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 95 శాతానికి గ్యారెంటీ ఇస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది లక్ష మంది మహిళలను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు. ఒకప్పుడు ఏపీ అంటే పలువురు ఇష్టపడేవారు కాదని. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే భలేభలే అంటు న్నారని చెప్పుకొచ్చారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చే పాలసీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. జపాన్, అమెరికా సరసన ఏపీ చేరబోతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తనను ఎవరూ మోసం చేయలేరని అన్నారు. వారసత్వంగా వచ్చిన సమ స్య రెవెన్యూని వెంటాడుతోందని తెలిపారు. ఈ సమస్యపైనే తాను శ్రద్ధ పెట్టానని. అవసరమైతే కొరడా తీసుకుంటానని హెచ్చరించారు. పెట్టుబడులు తెచ్చి 20 లక్షల మందికి ఉద్యోగా లు ఇస్తామని అన్నారు. ఏపీ వ్యాప్తంగా ఈవారం పెట్టుబ డులు రానున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అన్ని జిల్లాల సమాన అభివృద్ధికి కృషి



**కాకినాడ, నవంబర్ 11:** జిల్లాలో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. కాకినాడ పోర్టులో ఎమ్ఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ,పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంత రం మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని. ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపో యారని అన్నారు.పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూసుకుంటా రని తెలిపారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబ డిదారులు చెప్పారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ముందుకెళ్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు జరుగను న్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాల సీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని.. కాకినాడ పోర్టు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మె ల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది



**అమరావతి, నవంబరు11:** సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే ఎక్కువ అని అభివర్ణించారు.తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఉద్ఘాటించారు. తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని నొక్కిచెప్పారు.సనాతన భావాలు, ఆచారాలు ఎగతాళి చేస్తే తనకు ఎంతో ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. లౌకికతత్వం రెండు వైపులా ఉండాలని సూచించారు. హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.జనసేన నేత కిరణ్ రాయల్. అయితే, కిరణ్ రాయల్ శ్రీవారి లడ్డూని ధర్మారెడ్డికి ఇచ్చే ప్రయత్నం చేయగా లడ్డూ తీసుకోకుండా అక్కడ నుంచి ఆయన వెళ్లినట్లు సమాచారం.సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారుల నోటీసులుమరోవైపు.. కల్తీ నెయ్యి కేసులో విచారణకు హాజరు కావాలని టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బా రెడ్డికి సీబీఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 13వ తేదీన లేకపోతే 15వ తేదీన హాజరవుతానని సమాధానం ఇచ్చారు సుబ్బారెడ్డి. సనాతన ధర్మం అత్యంత పురాతనమైనదని ఉద్ఘాటించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో సనాతన ధర్మం ఒకటని అభివర్ణించారు. హిందువుల కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## గుంటూరు జిల్లాలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ పర్యటన



**గుంటూరు జిల్లా, నవంబరు11 :** గుంటూరు జిల్లాలోని వెంగళాయపాలెంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మంగళవారం పర్యటించారు. నల్లపాడు లయోలా స్కూల్లో పైలాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మహ్మద్ నజీర్, గల్లా మాధవి , మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద వెంగళాయపాలెం చెరువు వద్ద రూ.1.20కోట్లతో చేసిన అభివృద్ధి పనులని పరిశీలించారు శివరాజ్ సింగ్ చౌహన్.ఈ సందర్భంగా పైలన్‌ని ఆవిష్కరించిన అనంతరం మొక్కలు నాటారు కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహన్, పెమ్మసాని చంద్రశేఖర్. వెంగళాయపాలెం చెరువును శివరాజ్ సింగ్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పురాతన వెంగళాయపాలెం చెరువుని అత్యాధు నికంగా పునరుద్ధరించారని వ్యాఖ్యానించారు శివరాజ్ సింగ్ చౌహన్.వెంగళా యపాలెం చెరువు ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగా యని వివరించారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా పశువులకు తాగ ునీరు లభిస్తుందని వెల్లడించారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి ఈ చెరువుని ఉపయోగిం చవచ్చని వివరించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని పంచుతాయని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పేర్కొన్నారు.

## అదే లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ ముందడుగు



**తిరుపతి, నవంబర్ 11:** నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవంతో చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ వైపు అడుగులు వేయిస్తు న్నారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. అంతర్జాతీయంగా సీబీఎన్ అంటే ఒక బ్రాండ్ అని. ఆయన సీఎంగా ఉన్నారంటే పారిశ్రామికవేత్తలకు ఒక నమ్మకం, గౌరవమని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లోనే రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో 9.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ పని చేస్తున్నారని వెల్లడించారు.గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉంటే నేడు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడిదారులను ఆకట్టుకుంటున్నామని తెలిపారు. ఏపీ ఇండస్ట్రియల్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ ఎంఈ పాలసీ, ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ, క్లస్టర్ బేస్డ్ అభివృద్ధిపై దృష్టిసారించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, అమరావతి లను మెగా సిటీలుగా అభివృద్ధి చేయడంతో పాటు, ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చేయనుం దన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు, ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. పారిశ్రామికవే త్తలను, పరిశ్రమలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రమ్మంటుంటే, రాష్ట్రంలో మళ్ళీ జగన్ రాడు అనే గ్యారంటీ ఇవ్వమం టున్నారని మంత్రి తెలిపారు. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధ సంస్థలు, జాకీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, లులూ, బిఆర్‌షెట్టి గ్రూప్, ట్రైటాన్ ఎలక్ట్రానిక్స్, వంటి పరిశ్రమలతో పాటు ఫార్చ్యూన్ వంటి 500 కంపెనీలను కూడా జగన్ బలవంతంగా పక్క రాష్ట్రాలకు తరిమేశారని మ ండిపడ్డారు. మరలా జగన్ వస్తే రప్పా,రప్పా నరుకుతామని.. టెండర్లు రద్దు చేస్తామని.. విధ్వ ంసం చేస్తామంటూ పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిహార్ అంతర్జాతీయ సరిహద్దు 72 గంటలపాటు సీల్ దిల్లీ పేలుడు వేళ భద్రత కట్టుదిట్టం



**బిహార్:** బిహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన నేపథ్యంలో ఆ రాష్ట్రం లోని సరిహద్దును 72 గంటలపాటు సీల్ చేసినట్లు డీజీపీ వినయ్ కుమార్ తెలిపారు. “సోమవారం దిల్లీలో భారీ పేలుడు జరిగిన నేపథ్యంలో, బిహార్?లో అలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. ఎన్నికల దృష్ట్యా బిహార్‌ను ఆనుకుని ఉన్న అంతర్జాతీయ సరిహద్దును గత 72 గంటలుగా సీల్ చేశాం” అని బిహార్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు.బిహార్, నేపాల్ మధ్య దాదాపు 700 కి.మీ పొడవైన అంతర్జాతీయ సరిహద్దు ఉంది. బిహార్‌ని పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, మధుబని, సుపాల్ అరారియా, కిషన్‌గంజ్, సీతామర్హి అనే 7 జిల్లాలు నేపాల్?తో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ సరిహద్దుల గుండా ఎలాంటి ఉగ్రశక్తులు దేశంలోకి చొరబడకుండా బిహార్? పోలీసులు సీల్ చేశారు. అయితే నేపాల్‌తో బిహార్ స హా ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్‌లు కూడా సరిహద్దును పంచుకుంటున్నాయి. అంటే ఈ మూడు రాష్ట్రాలు కలుపుకుంటే, భారత్, నేపాల్ మధ్య ఏకంగా 1,300 కి.మీ సరిహద్దు ఉంటుంది. ఈ సరిహద్దును ‘సశస్త్ర సీమా బల్’ (ఎస్ఎస్‌బీ) పర్యవేక్షిస్తుంది.ప్రశాంతంగా ఎన్నికలు బిహార్‌లో ప్రస్తుతం రెండో దశ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. అయితే దిల్లీ పేలుడు నేపథ్యంలో ఎస్ఎస్‌బీ, బిహార్ రాష్ట్ర పోలీసులు దళాలు అంతరాష్ట్ర సరిహద్దుల వెంట సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తున్నాయని డీజీపీ తెలిపారు.బిహార్‌లో నవంబర్ 6న రికార్డ్ స్థాయిలో ఓటింగ్ నమోదు అయ్యింది. రెండో దశ ఎన్నికలు ఈరోజు జరుగుతున్నాయి. ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెలువడనున్నాయి.అమిత్ షా భద్రతా సమీక్షమరోవైపు కేంద్ర మంత్రి అమిత్ షా దిల్లీ పేలుడుపై మంగళవారం తన నివాసంలో ఉన్నత స్థాయి భద్రతా సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ డేకా, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ డేట్, దిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్‌గా ఈ సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఎఫ్ఎస్ఎల్, ఎన్ఐఏ బృందాలు మరోసారి దిల్లీ పేలుడు ప్రదేశానికి చేరుకున్నాయి. అదనపు ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించాయి. అయితే దిల్లీ పేలుడు, ఫరీదాబాద్‌లో భారీగా బాంబు తయారీ సామగ్రి లభ్యం కావడం వెనుక పెద్ద ఉగ్రవాద నెట్?వర్క్ పనిచేస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడులో 9 మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ముగ్గురు చనిపోయారు. దీనితో మృతుల సంఖ్య 12కు పెరిగింది. ఇంకా చాలా మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మరోవైపు, దిల్లీలో జరిగిన పేలుడు ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. నిందితులను ఎట్టిపరిస్థితుల్లో కూడా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. భూటాన్ పర్యటనకు వెళ్లి ప్రధాని మోదీ, ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

# తుంగభద్రలో నీరున్నా కాలువలకు వదలడం సాధ్యం కాదు



**బళ్లారి(బెంగళూరు):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా వంద పార్టీ కార్యాలయాలు నిర్మించాలని తల పెట్టిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని జలవనరుల శాఖా మంత్రి, డీసీఎం డీకే శివకుమార్‌న్నారు. కూడ్లిగిలో చెరువులకు నీరు వదిలే కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. తుంగభద్ర జలాశయంలో నీరున్నా కాలవలకు వదలడం సాధ్యం కాదని, రైతులు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. తుంగభద్రకు నీరు వదిలితే క్రస్ట్‌గేట్లు అమర్చడం సాధ్యం కాదన్నారు.రైతులు సహకరించకపోతే నీటి ప్రాజెక్టుకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. తుంగభద్ర డ్యాం క్రస్ట్ గేట్లు అమర్చే విషయంలో సీడబ్ల్యూసీ, రెండు రాష్ట్రాల అధికారులు బోర్డు కమిటీ సమావేశం అయి నిర్ణయం తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 100 కార్యాలయాలు నిర్మాణం చేపట్టిందన్నారు. ఇప్పటికే చాలా మంది ఎమ్మెల్యేలు పార్టీ కార్యాలయం కోసం స్థలాలు ఇచ్చారని, కొందరుఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు.

# దొంగ ఓట్లు కుదరవనే ‘సర్’కు వ్యతిరేకం



**చెన్నై:** రాష్ట్రంలో 21 ఏళ్ల అనంతరం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) వల్ల దొంగ ఓట్లు వేసేందుకు అవకాశం ఉండదన్న భయంతోనే డీఎంకే వ్యతిరేకిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ఆరోపించారు. కోయంబత్తూర్ విమానాశ్రయంలో మంగళవారం ఉదయం ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం, అర్హత కలిగిన వారు మాత్రమే ఓటరు జాబితాలో ఉండాలన్న దృష్టితో కేంద్ర ఎన్నికల కమిషన్ ‘సర్’ ప్రక్రియను రాష్ట్రంలో ప్రారంభించిందన్నారు.గతంలో 8 సార్లు ఓటరు జాబితాను సవరించారని, అయితే ఆ జాబితాల్లో మరణించినవారు, వలస వెళ్లి వారి పేర్లు కూ డా ఉండడంతో, వాటిని తొలగిండచడమే ‘సర్’ ఉద్దేశమని, ఈ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదన్నారు. డీఎంకే, మిత్రపక్షాలు ‘సర్’ మాట వింటేనే ఉలిక్కిపడుతున్నాయని, ఈ ప్రక్రియ పారదర్శకంగా, సకాలంలో పూర్తిచేసేందుకు బీఎల్వోలున్నారని తెలిపారు. నగరంలో దొంగఓటు వేసేందుకు యత్నించిన డీఎంకే నిర్వాహకులను మాజీ మంత్రి డి.జయకుమార్ పట్టించారని, ఓటరు జాబితా సవరణల్లో తప్పులుంటే వాటిని సరిచేసుకోవాలే కానీ, వ్యతిరేకించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు.

# దిల్లీ పేలుడు ఘటనలో 12కి చేరిన మృతుల సంఖ్య




**దిల్లీ:** దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు ఈ దుర్ఘటన వల్ల మరణించినవారి సంఖ్య 12కు చేరుకుంది. మరోవైపు, ఈ భారీ పేలుడుపై చర్చించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఉన్నతస్థాయి భద్రతా సమావేశం జరిగింది. అలాగే పేలుడు వల్ల మరణించినవారికి సుప్రీంకోర్టు నివాళులర్పించింది.పెరిగిన మృతుల సంఖ్యదిల్లీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 12కి చేరింది. సోమవారం జరిగిన ఈ పేలుడులో 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు చనిపోయారు. దీంతో ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 12కి చేరుకుందని దిల్లీ పోలీసులు తెలిపారు. మరికొందరు క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. అమిత్ షా హై-లెవెల్ మీటింగ్‌భారీ పేలుడుతో దేశ రాజధాని దిల్లీ ఉక్కిరిబిక్కిరైన వేళ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి భద్రతా సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం కర్తవ్యభవన్‌లో జరిగిన ఈ భేటీకి హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ డేకా, దిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్ హాజరయ్యారు. జమ్ముకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్ గా పాల్గొన్నారు. దిల్లీ పేలుడు, ఉగ్ర కుట్రలు, కశ్మీర్ ఘటనలపై చర్చించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దిల్లీ సహా దేశంలోని ఇతర ప్రాంతాలలో భద్రతా పరిస్థితిని సమీక్షించారని పేర్కొన్నాయి.నివాళులర్పించిన సుప్రీంకోర్టుదిల్లీ పేలుడు ఘటనపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో పేలుడు బాధితులకు నివాళులర్పించింది. సుప్రీంకోర్టు చట్ట నియమాలను కాపాడటానికి కట్టుబడి ఉందని పేర్కొంది. “ఈ కష్ట కాలంలో దేశ పౌరులకు సుప్రీంకోర్టు అండగా ఉంటుంది. చట్ట నియమాలను కాపాడటానికి దేశ అత్యున్నత న్యాయస్థానం కట్టుబడి ఉంది. పేలుడు వల్ల మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి” అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వ్యాఖ్యానించారు.ఎర్రకోట మెట్రో స్టేషన్ మూసివేత! మరోవైపు, దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రతా కారణాలు రీత్యా ఎర్రకోట మెట్రోస్టేషన్‌ను మూసివేసినట్లు ప్రకటించారు. అలాగే ఎర్రకోట మెట్రోస్టేషన్ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలను కూడా విధించామని తెలిపారు. “సర్వీస్ అప్డేట్. భద్రతా కారణాల దృష్ట్యా లాల్ ఖిలా మెట్రో స్టేషన్ (ఎర్రకోట మెట్రోస్టేషన్)ను మూసివేశాం. మిగతా అన్ని మెట్రో స్టేషన్లు యథావిధిగా పనిచేస్తున్నాయి” అని దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎక్స్ పోస్ట్?లో పేర్కొంది.

# మూడు రోజుల పాటు ఎర్రకోట బంద్



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ పేలుడు ధాటికి 13 మంది మృతిచెందగా, 20 మంది వరకు గాయపడ్డారు. అయితే ఈ నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజు ల పాటు విజిటర్స్‌కు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది.కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను ఇవాళ మూసివేశారు.

# ఢిల్లీ పేలుళ్ల ఘటన కీలక వ్యక్తి ఫొటో వెలుగులోకి




**ఢిల్లీ:** పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్‌ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది.ఉమర్ 1989 ఫిబ్రవరి 24న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామాలో జన్మించాడు. ఇతడు ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ మెడికల్ కాలేజీలో వైద్యునిగా పనిచేస్తున్నాడు. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో ‘వైట్ కాలర్’ టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిఎను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు.పేలుళ్లను అమలు చేశారిలా.ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూం సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి.7674 నంబర్ ప్లేట్ కలిగిన ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం.3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం.6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి.చేతులు మారిన కారు.దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయిం చాడు. ఆ వ్యక్తి నుంచి అమీర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమీర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమీర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు.వైద్యులుగా పనిచేస్తూ.ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధమున్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

# బిహార్‌లో ముగిసిన రెండో విడత పోలింగ్



**బిహార్ :** చెదురుమదురు ఘటనలు మినహా బిహార్ లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ సాగింది. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ అధికారికంగా ముగిసినా, లైనులో ఉన్నవారికి అధికారులు ఓటువేసే అవకాశాన్ని కల్పించారు. రెండో విడతలో 20 జిల్లాల పరిధిలోని 122 నియోజకవర్గాల్లో 12 మంది మంత్రులు సహా 1302 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకున్నారు. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. 4 లక్షలకు పైగా భద్రతా బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా బిహార్ వెంట ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల మూసివేత వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రులుబిహార్‌లో 243స్థానాలు ఉండగా ఈనెల 6వ తేదీన 121స్థానాలకు తొలివిడతలో పోలింగ్ జరిగింది. బిహార్ ఎన్నికల చరిత్రలోనే అత్యధికంగా 65.08శాతం ఓటింగ్ నమోదైంది. మంగళవారం ఇవాళ జరిగిన పోలింగ్‌లో వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు ఓటువేశారు. పశ్చిమ చంపారన్ నర్కటియాగంజ్ లో కేంద్రమంత్రి సతీశ్ చంద్ర దూబే ఓటు వేశారు. బిహార్ మంత్రి నితిశ్ మిశ్రా, బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ కుమార్ జైస్వాల్, జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరారియా జిల్లాలోని ఓ పోలింగ్ బూత్ దగ్గర బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఓటర్లపై దాడి చేసేందుకు బీజేపీ యత్నించిందని కాంగ్రెస్ ఆరోపించింది.ఆర్‌జేడీ నిబంధనలను ఉల్లఘించింది: బీజేపీబిహార్ ఎన్నికల రెండో దశ జరుగుతున్న సమయంలో ఆర్?జేడీ సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిందని బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. అలాంటి చర్యలు ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీస్తాయని ప్రధాన ఎన్నికల అధికారికి ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో బీజేపీ పేర్కొంది. బీజేపీ, ఎల్‌జేపీ కార్యకర్తలు కలిసి జేడీయూకు ఓటువేసేందుకు వెళుతున్నవారిని అడ్డుకున్నారని ఆర్జేడీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్ట్ చేసింది. ఆ పోస్టును తప్పుబట్టిన బీజేపీ ఎన్డీఏలో విభజన సృష్టించి ఓటర్లను ప్రలోభపెట్టాలని ఆర్జేడీ యత్నిస్తోందని మండిపడింది.ఇదిలా ఉండగా మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో దశ అసెంబ్లీ ఎన్నికల్లో 67.14శాతం పోలింగ్? నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. అత్యధికంగా కిషన్?గంజ్? జిల్లాలో 76.26 శాతం పోలింగ్? నమోదైనట్లు తెలిపారు. అదేవిధంగా కతిహార్‌లో 75.23 శాతం, పూర్నియాలో 73.79 శాతం, సుపాల్‌లో 70.69 శాతం, పూర్వి చంపారన్‌లో 69.02 శాతం, బంకాలో 68.91 శాతం, నవాడాలో సాయంత్రం 5 గంటల వరకు 57.11 శాతం పోలింగ్ నమోదైనట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ కేబినెట్‌లోని 12 మంది మంత్రుల భవితవ్యాన్ని రెండో దశ నిర్ణయించనుంది. ఇదిలా ఉండగా బిహార్ తొలి దశ ఎన్నికల్లో రాష్ట్ర చరిత్రలో అత్యధిక పోలింగ్ 65.08శాతం నమోదైంది.

# భారత్‌పై సుంకాలను తగ్గిస్తున్నట్టు అమెరికా ప్రకటన



**అమెరికా :** సుంకాల పేరిట భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న అమెరికా తాజాగా శుభవార్త అందించింది. భారత్‌పై సుంకాలనుసగానికి అనగా 50 శాతం తగ్గిస్తున్ననట్టు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రష్యా చమురు కొనుగోళ్లే ఈ సుంకాలు రెట్టింపు కావడానికి ప్రధాన కారణమని ట్రంప్ స్పష్టం చేశారు.’రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా భారత్‌పై అధిక సుంకాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు భారత్ ఆ కొనుగోళ్లను తగ్గించింది. ఫలితంగా.. మేము ఆ సుంకాలను సగానికి తగ్గిస్తున్నాం.’ అని ట్రంప్ అన్నారు. అంతకముందు భారత్‌తో వాణిజ్య సంబంధాలలో తగ్గుదల గురించి ట్రంప్ సూచనప్రాయంగా మాట్లాడుతూ.. తాము ఇండియాతో వాణిజ్య ఒప్పందానికి అతి దగ్గరగా ఉన్నామని, భారతీయ వస్తువులపై విధించిన అధిక సుంకాలను త్వరలో తగ్గించే అవకాశమున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ట్రంప్.. ప్రధాని మోదీని కూడా ప్రశంసించారు.భారత్.. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందన్న కారణంతో.. తొలుత 25 శాతం సుంకాన్ని విధించారు ట్రంప్. ఆ తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. రష్యా నుంచి చమురు, ఆయుధాలను కొనుగోలు చేయడం ద్వారా రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారత్.. రష్యాకు ఆర్థికంగా మద్దతిస్తోందని ట్రంప్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# దేశ ప్రజలారా పారాహుషార్ !



ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి



నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి.

అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే


---

# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

**ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు**

**టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు**


**న్యూఢిల్లీ,నవంబర్11:** దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. కొన్నాళ్లు.. జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా ఉన్నాడు. అనంతరం ఫరీదాబాద్ లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారులు అరెస్టు చేశారు. వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు కనుగొన్నారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్..ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఇక, తాజా పేలుడు నేపథ్యంలో ఉమర్ కుటుంబసభ్యులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి సోదరులు జహూర్, ఆషిక్ నబీలను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఉమర్ తన తల్లికి ఫోన్ చేసి.. లైబ్రరీలో చదువుకోవడంలో బిజీగా ఉన్నందున తనకు ఫోన్ చేయొద్దని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తన ఫోన్‌ను కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. పేలుడుకు కారణమైన కారులో ఓ వ్యక్తి శరీర భాగాలను అధికారులు గుర్తించారు. ఇవి ఉమర్‌వా, కావా అని తెలుసు కునేందుకు అతడి కుటుంసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పేలుడులో ఉమర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారు తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్ ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో



సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిన్‌ను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం.3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం.6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి. దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయించాడు. ఆ వ్యక్తి నుంచి అమీర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమీర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమీర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు. ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు.. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధం ఉన్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

---

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్



**విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర**

**భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు**

**హైదరాబాద్,నవంబర్11:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓఃఃను పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం



**రైల్వే, ఎయిర్‌పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం**

**క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు**

**న్యూఢిల్లీ,నవంబర్11:** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బ్లాస్ట్ తర్వాత భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటన తర్వాత అన్ని సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు నిఘా పెంచారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్ వద్ద ఢిల్లీ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కేంద్ర భద్రతా సంస్థలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అదనపు సిబ్బందిని మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ వద్ద అదనపు పోలీసు దళాలను మోహరించారు. ఏదైనా సంఘటన జరిగితే ఎదుర్కొనేందుకు భద్రతా సంస్థలన్నీ అప్రమత్తంగా ఉన్నాయి. కశ్మీర్ గేట్, సారాయ్ కాలే ఖాన్, ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్స్ వద్ద తనిఖీలను కఠినతరం చేశారు. పోలీసు బృందాలు నిరంతరం ప్రయాణికులను పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీని చేస్తున్నాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించడానికి బస్ టెర్మినల్స్ ఎంట్రీ, ఎగ్జిట్ల వద్ద బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్, హజ్రత్ నిజాముద్దీన్, సారాయ్ రోహిల్లాతో సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పీఆర్‌పీ అదనపు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ఆవరణ, ప్రవేశ ద్వారాలపై తనిఖీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజ్ స్కానర్లతో సోదాలు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో ఏదైనా అలసత్వాన్ని సహించబోమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.

బుధవారం, నవంబర్ 12, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 8

# ఏలూరు సెంట్ అన్స్ మహిళా కళాశాలలో యువజనోత్సవాలు.



**ఏలూరు, నవంబర్ 11** సెంట్ అన్స్ మహిళా కళాశాలలో నిర్వహించిన జిల్లా యూవజనోత్సవాలు, మరియు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను స్మరించుకుంటూ, విద్యా రంగంలో ఆయన చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను గుర్తించి సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ గణపరిచిన ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, మైనారిటీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ వి.వి.ఎస్.ఎన్. మూర్తి గారు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సెల్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రవేటికరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.





**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 12:**నందిగామ పట్టణంలోని ఈరోజు న వైస్సార్సీపీ నందిగామ నియోజకవర్గ లీగల్ సెల్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రవేటికరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నందిగామ పట్టణం కోర్టు రోడ్డు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయవాదులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వైస్సార్సీపీ లీగల్ సెల్ నాయకుల తో కలసి న్యాయవాదులతో సంతకాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ ల ప్రవేటికరణ ను తక్షణమే విరమించుకోవలని వారు డిమాండ్ చేశారు.


# ఏడవసారి ఎన్జీవో సంఘ అధ్యక్షుడుగా కెంచే లక్ష్మీనారాయణ........



**రాయదుర్గం, నవంబర్ 11:**అనంతపురం జిల్లా రాయదుర్గం యూనిట్ ఎన్జి జీవో అధ్యక్షుడుగా కె%శే%చే లక్ష్మీనారాయణ ఏడవసారి ఎన్నికయ్యారు. 2005లో మొదటిసారి ఎన్నిక కాగా మూడేళ్లకోసారి జరిగే ఎన్నికలలో వరుసగా ఎన్నికవుతూ , ఏడవసారి కూడా ఆయనే ఎన్నికయ్యారు. కెంచే లక్ష్మీనారాయణ రాయదుర్గం పట్టణంలో సమైక్యాంధ్ర ఉద్యమ సారథిగా ఉంటూ ఉద్యమంలో వచ్చిన మిగులు నిధులతో సమైక్యాంధ్ర భవనాన్ని 2017 సంవత్సరంలో నిర్మించి రాష్ట్రంలోనే సంచలనం సృష్టించారు. ఉద్యోగుల ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ 2022లో జగన్ ప్రభుత్వంలో ఆంక్షలను, స్థానిక పోలీసుల హెచ్చరికలను ఖతరు చేయకుండా మూత్రపిండాల బాధితుడి వేషంలో విజయవాడకు చేరుకొని బి ఆర్ టీఎస్ వద్ద జరిగిన ఉద్యోగ మహోద్యమంలో ఉద్యమస్ఫూర్తికి మహోన్నతం చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఈ మారుమూల ప్రాంతంలో ఉద్యమ కెరటం ఉవ్వెత్తున లేపి, ఢిల్లీలోని కాంగ్రెస్, బిజెపి పార్టీ కేంద్ర కార్యాలయాల వద్ద రాష్ట్ర విభజన నిరసనగా ధర్నాలో పాల్గొని అరెస్టు కావడంతో ఆయన పోరాట పటిమకు నిలువుటద్దంగా మారారు. రక్తదాన మహోద్యమాన్ని గ్రామ గ్రామానికి తీసుకుని వెళ్లి జిల్లాలో అత్యధికంగా రక్త సేకరణ చేసినందుకు కృషి చేశారు. 2019 లో రాష్ట్ర గవర్నర్ ' ప్రాణ రక్షక్'అవార్డు బహుకరించి బంగారు పతకాన్ని అందజేసిన ఘటన వేలాది ప్రాణాలకు ఉపశమనం. పబ్లిక్ హెల్త్ సైంటిస్ట్ గా, సంఘ సేవకుడిగా, రక్తదాన ఉద్యమ నిర్మాతగా రాయదుర్గం ప్రాంతంలో విస్తృత సేవలు అందించారు. ఎన్జీవో చరిత్రలో రికార్డు స్థాయిలో ఆయన ఏడోసారి ఎన్నికైనందుకు పలువురు ఆయనకి అభినందనలు తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలో అన్నదానం





**యాడికి నవంబర్ 11** :యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో నంద్యాల జిల్లా అబ్దుల్లాపురం గ్రామ వాస్తవ్యు లు వీరాపురం కళావతి ,ఆమె పెద్ద కుమారుడు వీరాపురం సునీల్, భార్య కీర్తన, చిన్న కుమారుడు సీమోన్ , మనవరా లు తనుషా, మనవడు చర్విక్ వీరి కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులకు, వృద్ధులకు భోజనం పెట్టాలి అని, ఒక ఆశతో ప్రేమ కలిగి చిన్న బిడ్డ తనూష పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి,వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# కేటీఎస్ డిగ్రీ కళాశాలలో యన్. సి. సి. కి క్యాడేట్ల ఎంపిక....



**రాయదుర్గం టౌన్, నవంబర్ 11:**పట్టణ సమీపంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు 2025-26 సంవత్సరానికి ఎన్సిసికి క్యాడెట్ల ఎంపిక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. క్యాడెట్ల ఎంపిక ప్రక్రియ చేసేందుకు అనంతపూర్ 6-ఆంధ్ర బెటాలియన్ నుండి సుబేదార్లు రాజేష్, కైలాస్ లు విచ్చేసి 21 మంది క్యాడేట్లను ఎంపిక చేశారు. క్యాడేట్లకు రన్నింగ్, పుస్పింగ్, ఎన్సిసిట్రాక్ పోటీ, మరియు ఇతర పోటీలు నిర్వహించి వీరిని ఎంపిక చేశారు. ఎంపికైన నూతన ఎన్సిసి క్యాడేట్లకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సునీల్ కన్నా, బాల నరసింహులు,బాబు, ప్రశాంత్, వినోద్ కుమార్, గోవర్ధన్, మల్లికార్జున, సీనియర్ ఎన్సిసి క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యుమోనియా వ్యాధి ప్రమాదకరం, ప్రాణాంతకం

### (12 నవంబర్ "ప్రపంచ న్యుమోనియా దినం" సందర్భంగా)

2021లో న్యుమోనియా అంటువ్యాధితో 2.2 మిలియన్లు మరణించగా అందులో 5.02 లక్షల మంది పిల్లలు ఉన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న పిల్లల అధిక మరణాలకు కారణమైన వ్యాధి న్యుమోనియా. కోవిడ్-19 కారణంతో మరో 10 మిలియన్లు కూడా అదనంగా మరణించినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. అధిక ప్రాణాలను గైకొంటున్న వ్యాధుల్లో న్యుమోనియా ప్రధానమైనదని తేలింది. వాతావరణ ప్రతికూల మార్పులు, గాలి కాలుష్యం కోరలు చాచడంతో శ్వాస వ్యవస్థ, ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నం కావడం, న్యుమోనియా మహా విపత్తు వస్తుందనే భయం కూడా ఉందని, మిలియన్ల జనులు న్యుమోనియా సోకే ప్రమాదపు అంచున ఉన్నారని వైద్యులు అంచనా వేస్తున్నారు. న్యుమోనియా వ్యాధి ఐదేండ్ల లోపు పిల్లలకు, వృద్ధులకు వస్తుంది. టీకాలు వేయించుకోని వారు, పోషకాహారలోపాలు, ఇంట్లో వంట చెరుకు వాడే వారు, కలుషిత గాలి పీల్చే పెద్దలు, పొగ త్రాగే దురలవాటు ఉన్న వారు అధికంగా న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంటుంది.

ప్రపంచ న్యుమోనియా దినం-2025 ఇతివృత్తం::

న్యుమోనియా వ్యాధి తీవ్రత, ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం 2009 నుంచి ప్రతి ఏట 12 నవంబర్ రోజున "ప్రపంచ న్యుమోనియా దినం" పాటిస్తూ ఆ వ్యాప్తి పట్ల కనీస అవగాహన కల్పించడం జరుగుతోంది. బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగీ సంక్రమణ కారణంగా తాపజనక శ్వాస రుగ్మత (ఇన్ఫ్లమేటరీ రెస్పిరేటరీ డిసార్డర్) లేదా న్యుమోనియా వ్యాధి అంటుకుంటుంది. ఈ సూక్ష్మజీవులు ఊపిరితిత్తుల్లో చేరి "ఎల్వియోలి" అనే భాగంపై ప్రభావాన్ని చూపి న్యుమోనియాకు దారి తీస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. బలహీన వ్యాధినిరోధకశక్తి కలిగిన పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా సోకి ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ప్రపంచ న్యుమోనియా దినం -2025 ఇతివృత్తంగా "పిల్లల మనుగడ (చైల్డ్ సర్వైవల్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

న్యుమోనియాలో రకాలు:

న్యుమోనియా నివారించదగిన అంటు వ్యాధి. వ్యాధిగ్రస్థులు తుమ్మడం, దగ్గడం, ముక్కు చీదడం లాంటి సందర్భాల్లో మరొకరికి సంక్రమిస్తుందని తెలుసుకోవాలి. పిల్లల్లో బ్యాక్టీరియా కారణ స్ట్రెప్టోకోకల్ న్యుమోనియా అతి ప్రధానమైనది. దాని తర్వాత హిమోఫిలస్ ఇన్ఫ్లుయెంజా రెండవ ప్రధానమైనది. న్యుమోనియాలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వ్యాధి వైరస్ వర్గంలో ముఖ్యమైనది. న్యుమోనియా వ్యాధికి చికిత్స కూడా అందుబాటులో ఉన్నది. ప్రపంచ న్యుమోనియా దినం వేదికగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్జిఓలు, ఇతర సంస్థలు కలిసి న్యుమోనియా పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగగ్రస్థులకవ చికిత్సా పద్ధతులు వివరించడం మంచి ఫలితాలను ఇస్తాయి. న్యుమోనియాను తొలిదశలో గుర్తించడం, చికిత్స తీసుకోవడం, నివారణ మార్గాలను తెలుసుకోవడం లాంటి అంశాలను గుర్తుంచుకోవాలి.

న్యుమోనియా సోకడానికి కారణాలు:

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి ఏట 14 లక్షల పిల్లలు న్యుమోనియా సోకి చనిపోవడం, పిల్లల మరణాల్లో 18 శాతం వరకు న్యుమోనియా కారణం కావడం గమనార్హం. యూనిసెఫ్ వివరాల ప్రకారం ప్రతి 39 సెకన్లకు ఒక పిల్లవాడు న్యుమోనియాతో మరణిస్తున్నాడు. వృద్ధుల్లో న్యుమోకోకల్ న్యుమోనియా అధికంగా సోకుతుంది. న్యుమోసిస్టిక్ జిరోవెస్సీ వ్యాధి ఫంగస్ సోకడంతో వస్తుంది. గాలి కాలుష్యం, స్మోకింగ్ వల్ల 16 లక్షల వృద్ధులు మరణిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఓ, యూనిసెఫ్‌లు సంయుక్తంగా న్యుమోనియా, డయేరియా వ్యాధుల కట్టడకి గ్లోబల్ ఆక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏండ్లు దాటిన వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్న రోగులు, పర్యావరణ కాలుష్య ప్రాంతాల్లో నివసిస్తున్న జనులు, హెచ్ఐవి/క్యాన్సర్ లాంటివి సోకిన వ్యాధిగ్రస్థులు న్యుమోనియా ప్రమాదంలో పడే అవకాశాలే ఎక్కువ.

నివారణ మార్గాలు:


టీకాలు వేయించడం, పోషకాహారం అందిచడం, గాలి కాలుష్యాన్ని తగ్గించడం వల్ల న్యుమోనియా వ్యాధి తీవ్రత తగ్గుతుంది. ఆంటీబ్యాక్టీరియల్, అంటీ వైరల్, ఆంటీ ఫంగల్ ఔషధాలతో న్యుమోనియా కట్టడి జరుగుతుంది. భౌతిక దూరాలు పాటించడం, మాస్కులు ధరించడం, పబ్లిక్ పిరజేశాల్లో ఉమ్మి వేయకుండా ఉండడం, దగ్గినపుడు లేదా తుమ్మినపుడు కండువా కప్పుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, నదుల్ని కలుషితం కాకుండా చూసుకోవడం లాంటి పలు దాగ్రత్తలు న్యుమోనియా కేసులను తగ్గిస్తాయి.

పిల్లలకు, పెద్దలకు అతి ప్రమాదకరమైన అంటు వ్యాధిగా నిలిచిన న్యుమోనియా పట్ల సరైన అవగాహన పెంచుకొని అలాంటి ప్రాణాంతక రుగ్మతకు చరమగీతం పాడదాం, న్యుమోనియా కానరాని భారతాన్ని నిర్మించుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# అందె వేసిన అక్షర శిల్పి అందెశ్రీ

తెలంగాణ నేల మీద ప్రతి చినుకులోనూ, ప్రతి శ్వాసలోనూ ఆయన పదాల పరిమళం ఉంది. ప్రజల గుండెల్లో మోగిన స్వరం, తెలంగాణ భూమి హృదయ స్పందన ు అదే అందెశ్రీ. పల్లె గాలిలో పుట్టి, మట్టి వాసనలో పెరిగి, ఆ మట్టికే జీవం ఇచ్చిన కవి ఆయన. ఎక్కడా పాఠశాల తలుపు తట్టకపోయినా, అక్షరం అంటే ఏమిటో, ఆ అక్షరంలో మనిషి అంటే ఏమిటో, తన జీవితంతో రాసిన సజీవ గీతం ఆయనదే. ఆయన జీవితం గొడ్ల కాపరిగా పల్లె పంట పొలాల్లో గడిపిన ఆ చిన్నవాడు, తర్వాత తన గొంతులోనుంచి పుట్టిన పదాలతో లక్షల మంది మనసులను కదిలించాడు, మట్టిలోని మాట నేర్చుకున్నాడు. ప్రజల మాటను పద్యంగా మలచి, బతుకే గీతమని నిరూపించాడు. ఆశుకవిగా ఆవేశం, ఆవిరి, ఆవిష్కరణ ు ఈ మూడింటినీ మేళవించి ఆయన రాసిన ప్రతి పంక్తి పల్లె చప్పుళ్లతో నిండి ఉంటుంది. ఉద్యమ కాలంలో పల్లెలో పల్లెలో ఆయన పాడిన పద్యాలు కేవలం గీతాలు కాదు ు అవి మనసును మేల్కొలిపిన మంత్రాలు. ఆ గళం తెలంగాణకు ఊపిరి ఇచ్చిన గళం. "జయ జయహే తెలంగాణ, జననీ జయ కేతనం" అనే పంక్తి మాత్రమే కాదు, అది ఈ నేల గుండె చప్పుడే. ఆ గీతం రాష్ట్ర గీతంగా మారడం యాదృచ్ఛికం కాదు, అది తెలంగాణ ప్రజల గౌరవ చిహ్నం. అందెశ్రీ కవిత్వం అంటే మానవ హృదయపు మట్టివాసన. ఆయన పల్లె జీవితం నుంచి పుట్టిన పదాలు వాన చినుకుల్లా జారిపడి మనసుల్లో మొక్కలు నాటాయి. "మాయమైపోతున్నడమ్మో మనిషన్నవాడు"



అంటూ రాసినప్పుడు ఆయన కేవలం సమాజాన్ని కాదు, మన అంతరంగాన్నీ బుద్ధి పరిచాడు. "పల్లె నీకు వందనమమ్మో" అని పల్లె తల్లిని ఆరాధించినప్పుడు, ఆ పాట భూమి వాసనను మన కళ్ళలోకి తెచ్చింది. నారాయణమూర్తి తీసిన సినిమాల్లో ఆయన పాటలు తెలంగాణ బతుకును తెరపైకి తెచ్చాయి. గంగ సినిమాకు ఆయన రాసిన పాటకు నంది పురస్కారం రావడం సాహిత్యానికి ప్రజలు ఇచ్చిన ప్రతిస్పందన. ఆయన రచనలు కేవలం కవితలు కాదు ు అవి బతుకుతో నిండిన పాఠాలు. తెలంగాణ కవిత్వం అంటే ఏమిటి అని అడిగితే సమాధానంగా అందెశ్రీ పేరు వినిపిస్తుంది. అనేక పురస్కారాలు ఆయనను ఆవరించాయి. కాకతీయ విశ్వవిద్యాలయం ఇచ్చిన గౌరవ డాక్టరేట్, దాశరథి పురస్కారం, సాహితీ పురస్కారం, నంది అవార్డు ు ఇవన్నీ ఆయన కవిత్వానికి పూసిన పూలు మాత్రమే. ఎందుకంటే ఆయన మాటల్లో మానవతా పాఠం ఉంది. ఆయన జీవితం ఒక స్ఫూర్తి. అక్షర ప్రయాణాన్ని సాగిస్తూ డాక్టరేట్ అందుకున్న మార్గం ఒక అద్భుత గాథ. ప్రకృతి ఆయన గురువు, పశువుల గొంతులు ఆయన లయ, వాన చినుకులు ఆయన తాళం. తెలంగాణ సాహిత్యం ఆయన లేక అసంపూర్ణం. ఆయన కవిత్వం ఆ నేల తల్లిపాలు, ఆ పల్లె మనసు. 2025 నవంబర్ పదవ తేదీ ఉదయం హఠాత్తుగా ఆయన శ్వాస ఆగిపోయినా, ఆయన స్వరం మాత్రం ఆగలేదు. తెలంగాణ పాఠశాలల్లో, సాంస్కృతిక వేదికల్లో, పల్లెల్లో ఆయన గీతం ప్రతిరోజూ నినదిస్తుంది. తెలంగాణ తల్లి కన్నీటిగా ఆయన పద్యం మారి ప్రతి మనసులో జ్ఞాపకమై నిలిచిపోయింది. అందెశ్రీని మట్టి తీసుకుపోయినా, ఆ మట్టి మీద ఆయన అక్షరాలు ఇంకా నిలిచే ఉన్నాయి. తెలంగాణ ఆత్మ గీతకర్తగా ఆయన చరిత్రలో నిలిచారుబీ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ నిలిచిపోతారు. తెలంగాణ తల్లి ఊపిరిలో మోగే గీతమే ఆయన జీవితం ు ఆయన కవిత్వమే ఆయన చిరంజీవి రూపం. చిటికెన కిరణ్ కుమార్

డా. వద్దేపల్లి కృష్ణ జాతీయ సాహిత్య తొలి పురస్కార గ్రహీత ఐ బి ఆర్ ఎఫ్ సభ్యులు

# మౌలానా ఆజాద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్, నవంబర్ 11:**స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం మౌలానా ఆజాద్ 136వ జయంతి సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం మగ్దూంపూర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర-3, బొమ్మకల్ బాలుర-1 ఆశ్రమ పాఠశాలలలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో గులాం అహ్మద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమహనీయునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ అబుల్ కలామ్ జయంతి రోజున జరుపుకునే జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు. మనిషికి మూలం చదువేనని బాల్యదశలోనే చదువును వంట పట్టుకుని చదివితే ఉజ్వల భవిష్యత్తు సహకారం అవుతుందని చెప్పారు. మైనారిటీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లుగా పారామెడికల్ కోర్సుల్లో ఉన్నత విద్యావంతులుగా రాణిస్తున్నారని



పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు చదువుకున్న పాఠశాల పేరును ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని, దేశ సేవకై ఐఏఎస్ ఐపీఎస్ అధికారులుగా, ప్రత్యక్ష రాజకీయాల్లోనూ రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు అలవాటు పడకూడదన్నారు. ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మాట్లాడే కుల, మతపరమైన అంశాలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవద్దని, కుల మతాల కతీతంగా ఉన్నతమైన లక్ష్యంతో చదువును కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. మక్దంపూర్ మైనార్టీ ఒకేషనల్ కళాశాల నుంచి వివిధ మల్టీ నేషనల్ కంపెనీలలో ఉన్నత ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మైనారిటీ




గురుకులాలకు విరివిగా నిధులు అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గురుకులాల వ్యూహకర్తలైన ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి, అసెంబ్లీ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీలకు, సమర్థవంతంగా గురుకులాలను నిర్వహిస్తున్న ప్రతిభాశీలి మైనార్టీ గురుకులాల సెక్రటరీ షఫీ ఉల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు అలరించాయి. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్స్ చంద్రమోహన్, మహేశ్, విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ అలీ, అకాడమీ కోఆర్డినేటర్ మేరాజ్, వార్డెన్ లు సైఫ్ఉద్దీన్, ఉస్మాన్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి

### ఎంపీ ని కోరిన టీయూడబ్ల్యూజే నాయకులు.

**జగిత్యాల:** జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అంద చేశారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో



రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా 12/11/25 ర్యాలీలను జయప్రదం చేయండి
## చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి

**తిరుపతి:**మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకం గా ఈ నెల 12 న చంద్రగిరి అసెంబ్లీ నియోజవర్గం లో వైయస్ఆర్ సీపీ చేపట్టిన నిరసన ర్యాలీనీ విజయవంతం చేద్దామని చంద్రగిరి నియోజకవర్గంలోని విద్యార్థి లోకానికి ఆ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేలా జరిగే ఈ ర్యాలీలో విద్యార్థి లోక%శీ% అంతా పాల్గొంటుందని ఆయన చెప్పారు.దీన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.అందరి సహకారంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు ఆందోళనలు,ర్యాలీలతో జాతీయస్థాయిలో చర్చ జరిగి చంద్రబాబు ప్రభుత్వం దిగివస్తుందన్నారు. ఈ పోరాటం లో కలసి వచ్చే విద్యార్థి, యువత,కుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ఇలా అందరినీ కలుపుకొని ముందుకెళ్తాని చెంగల్ రెడ్డి చెప్పారు.సోషల్ మీడియా,డిజిటల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన విద్యార్థు లను కోరారు.అన్ని తరుగుతల వారినీ ఒక్క తాటి పైకి తీసుకోచ్చి ర్యాలీలు విజయవంతం చేయాలన్నారు..మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా 12/11/25 ర్యాలీలను జయప్రదం చేయండి



చంద్రగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సిపి విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి మెడికల్ కాలేజ్ ప్రవేటీకరణకు వ్యతిరేకం గా ఈ నెల 12 న చంద్రగిరి అసెంబ్లీ నియోజవర్గం లో వైయస్ఆర్ సీపీ చేపట్టిన నిరసన ర్యాలీనీ విజయవంతం చేద్దామని చంద్రగిరి నియోజకవర్గంలోని విద్యార్థి లోకానికి ఆ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేలా జరిగే ఈ ర్యాలీలో విద్యార్థి లోక అంతా పాల్గొంటుందని ఆయన చెప్పారు.దీన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామన్నారు.అందరి సహకారంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు ఆందోళనలు,ర్యాలీలతో జాతీయస్థాయిలో చర్చ జరిగి చంద్రబాబు ప్రభుత్వం దిగివస్తుందన్నారు. ఈ పోరాటం లో కలసి వచ్చే విద్యార్థి, యువత,కుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ఇలా అందరినీ కలుపుకొని ముందుకెళ్తాని చెంగల్ రెడ్డి చెప్పారు.సోషల్ మీడియా,డిజిటల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన విద్యార్థు లను కోరారు.అన్ని తరుగుతల వారినీ ఒక్క తాటి పైకి తీసుకోచ్చి ర్యాలీలు విజయవంతం చేయాలన్నారు

# న్యూ హెూప్ నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహెూత్సవం వైభవంగా





**ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 11:**జగ్గయ్యపేట మండలం, బండిపాలెం గ్రామంలో న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ. పి. ప్రభుదాస్, రూత్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో న్యూ హెూప్ నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహెూత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని, ప్రార్థనా మందిరాన్ని ప్రతిష్ఠించి, విశ్వాసులందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### జాతీయ విద్యా దినోత్సవ సభలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.





**రాయదుర్గం, నవంబర్ 11:**మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని జామియా మహమ్మదీయ అరబియ మదరసా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత బడ్జెట్లో మైనార్టీ సంక్షేమం కోసం రూ.5212 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల మంది ఇమాముల వేతనాల కోసం ఇటీవలే రూ.45 కోట్లు మంజూరు చేశారని వివరించారు. అలాగే షాదీ ఖానాల నిర్మాణం, మైనార్టీ సంక్షేమానికి అవసరమైన ఇతరత్రా చర్యలు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్ టి రామారావుకు మైనార్టీలు వీరాభిమానులుగా ఆనాడు గుర్తింపు పొందారన్నారు. ఆనాటి నుండి నేటి వరకు మైనార్టీల సంక్షేమానికి టిడిపి పాటు పడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని వెల్లడించారు. మిగతా మతాల వారితో పాటు మైనార్టీలు మంచి జీవన ప్రమాణాలతో ఎదగాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందన్నారు. ఇతర మతస్తులతో సహృద్భావ, ఐకమత్యంతో మైనార్టీలు ఆత్మ విశ్వాసంతో అభివృద్ధివైపు పయనిస్తున్నారన్నారు. ఉర్దూ టీచర్ల కొరతను తప్పక అధిగమిస్తామని తెలిపారు. అలాగే ఉర్దూ స్కూల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో మైనార్టీ రక్షణ, సంక్షేమం, అభివృద్ధికి తాను ప్రత్యేక శ్రద్ధ పెట్టానన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల పట్టణంలో షాదీఖానా నిర్మాణం ఆలస్యం అవుతోందన్నారు. వచ్చే ఏడాది నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప విద్యావేత్త అని కొనియా డారు. ఆయన తొలి భారత విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తూ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో అవసరాలకు తగ్గట్టుగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడానికి కృషి చేశారన్నారు. బలమైన విద్యావ్యవస్థ నిర్మాణానికి ఆయన పునాదులు వేశారని పేర్కొన్నారు. విద్యావంతులు సమాజ నిర్మాణానికి ఓ దిక్సూచిలా పనిచేస్తుంటారన్నారు. బిఆర్ అంబేద్కర్, ఆదికవి వాల్మీకి మహర్షి లాంటి వ్యక్తుల జీవన విధానం అనుసరించిన మార్గం నేటితరానికి ఆదర్శప్రాయ మన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కడ్డిపూడి మహబూబ్ బాషా, జావీద్, జీలాన్,బండి చిన్న, పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాజీగూడెంలోని బర్డ్ షాపులలో అనాధికారకంగా వారిపై చింతలపూడి ఎక్సైజ్ శాఖ దాడులు.



**ఏలూరు జిల్లా :**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , డి ఈ పి ఓ ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య గారు ఆదేశాలు ప్రకారము ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు , ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది సంయుక్తంగా కలిసి ఎక్సైజ్ నేరములు కొరకు లింగపాలెం మండలం, ధర్మాజీ గూడెం గ్రామము లో ఎక్సైజ్ నేరములు , అనధికార మద్యం షాపులు (బెల్ట్ షాపు) నిర్వాహకుల పై దాడులు నిర్వహించగా చిన్నం నాగమణి అను మహిళ వద్ద నుండి 180 ml పరిమాణం కలిగిన (19) డ్యూటీ పెయిడ్ (DPL) మద్యం సీసాలను స్వాధీన పరచుకొని, ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనదిఅలాగే లింగపాలెం మండలం వేములపల్లి గ్రామంలోని పాత నాటు సారాయి కేసులో నిందితురాలు అయిన నత్తా రాములమ్మ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లింగపాలెం వారి ఎదుట బైండ్ ఓవర్ చేసిన బాండ్ ను ఉల్లంఘించిన కు గాను తహసీల్దార్ వారు విధించిన రూ:3000/- అపరాధ రుసుము ను ప్రభుత్వమునకు చలానా రూపము లో చెల్లించినారు!ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ ఫణి కుమార్ , ఏలూరు స్టేషన్ స్టేషన్ ఎస్.ఐ. గౌరీ శంకర్, సిబ్బంది మరియు స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ అయిన పి.అశోక్ తెలిపినారు!

# 14 కోట్లతో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్-పారిశ్రామిక వాడ నిర్మాణం





**ఏలూరునవంబర్ 10. :**ఔత్సాహికులైన యువ పారిశ్రామిక వేత్తలను అన్నివిధాలా ప్రోత్సహిస్తూ, పరిశ్రమల స్థాపనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎదురైన సవాళ్ళన్నీ అధిగమించి సమున్నత లక్ష్యం దిశగా కూటమి ప్రభుత్వం కీలకమైన అడుగు వేసిందని ఆయన వెల్లడించారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద ఏపి ఎమ్ఎస్ఎమ్ఈ అండ్ ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ 4.0లో భాగంగా 2.2 ఎకరాల్లో సుమారు 14కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటుచేయనున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ - పారిశ్రామిక వాడ నిర్మాణ పనులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులను ఏర్పాటు చేసి పరిశ్రమలను ప్రోత్సహించాలన్న కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు హేలాపురిలో కూడా దీని ఏర్పాటుకు బీజం పడింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాలో ఎమ్ఎస్ఎమ్ఈకి శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు స్వశక్తితో స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన అవకాశాలను కూటమి ప్రభుత్వం పుష్కలంగా కల్పిస్తోందని చెప్పారు. వాటన్నింటినీ ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా హేలాపురి నగరంలోని నడిబొడ్డులో పార్క్ ఏర్పాటుకు అనువైన స్థలం లభించడం అదృష్టమన్న ఆయన,,, ఇక్కడ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశించిన స్థాయిలో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఎమ్ఎస్ఎమ్ఈల ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రవాణా సౌకర్యం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఏపిఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి. సాల్మన్‌రాజు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, తహశీల్దార్ గాయత్రీ దేవి, మరియు వివిధ హెూదాలలో ఉన్న ప్రభుత్వ అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు






**ఆదోని :**ఆదోని మండలం నాగలాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అస్వస్థతకు గురైన చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, పి ఎస్ ఎ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, ఎస్ ఎస్ ఎ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్‌లు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వైద్యులు అందించిన వివరాలను తెలుసుకున్న అనంతరం వారు చిన్నారుల తల్లిదండ్రులను ధైర్యపరుస్తూ, ప్రభుత్వమే బాధ్యత తీసుకుని అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. నాయకులు మాట్లాడుతూ చిన్నారులు త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి కోరుకుంటున్నాం. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, ఆహార పదార్థాలను పరిశీలించాలని వారు మాట్లాడం జరిగింది.అదేవిధంగా బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు.

# దోషులకు శిక్ష తప్పదు.. ఢిల్లీ పేలుళ్ల ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి.



**ఏలూరు/ఢిల్లీ, నవంబర్ 11.** ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను తీవ్రంగా ఖండించారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ.. ఢిల్లీ పేలుడు ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో 12 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఉగ్రవాదులైనా, మరెవరైనా సరే శిక్ష అనుభవించక తప్పదని, ప్రజలెవరూ భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం కోసం ఎంతవరకైనా వెళ్లి పోరాడతామని ప్రధాని మోదీ ఇప్పటికే చెప్పారని, కారు బాంబు పేలుళ్ల కారకులకోసం భద్రతా దళాలు గాలిస్తున్నాయని, త్వరలోనే నేరస్థులను పట్టుకోవడం జరుగుతుందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో వెల్లడించారు.

# జగ్గయ్యపేట నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం - భూమి పూజ కార్యక్రమంలో





**. ఎన్టీఆర్ జిల్లా నవంబర్ 12** జగ్గయ్యపేట నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం -భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి వేగంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ 175 మీడియం అండ్ మైక్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలం జయంతిపురం గ్రామంలో 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , జాయింట్ కలెక్టర్ఎస్.ఇలక్కియా ఆర్డీవో బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పరిశ్రమల దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. జయంతిపురంలో ప్రారంభమ వుతున్న ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, జగ్గయ్యపేట ప్రాంతం పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి కోసం చెందడానికి దోహదం చేస్తుంది,"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహా రావు, పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వత్సవాయి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కాసారం కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, బండ్ల జాన్ ప్రకాష్, రావూరి విశ్వనాథం, కారుపాటి డేవిడ్, గుండ్ల కృష్ణారావు, మాదినేని వెంకట్రావు, అనుమాల వేదాద్రి,మల్లెబోయిన జ్వాలా, పసుమర్తి మహేష్, ఇస్లావతు శ్రీను, సేటియా,బొడ్డు జయ, నంబూరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెను వెంటనే తాగునీటికి పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం . నవంబర్ 11** :కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గ్యాస్ గోడన్ వెనుక ఉన్న కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని కాలనీకి చెందిన మహిళలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకురావడంతో వెను వెంటనే మున్సిపల్ కమీషనర్ కు ఫోన్ చేసి రేపటి లోగా కుళాయిలు వేయించి తాగునీటి సమస్య తీర్చాలని, అక్కడ తన స్వంత నిధులతో రెండు ట్యాంకులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు




**రాయదుర్గం టౌన్,నవంబర్ 11:**పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘం ఛైర్పర్సన్ ఛాంబర్ నందు ఛైర్పర్సన్ పోరాళ్ళు శిల్ప, మరియు కమిషనర్ దివాకర్ రెడ్డి, సిబ్బంది అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి గా పనిచేశారనీ మరియు భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒక్కడిగా అతను ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, భాషలయందు ప్రవీణుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శారదా దేవి, గౌని లావణ్య, మరియు నాయకులు , దివాకర్, నజీర్ అహ్మద్, శ్రీరామ్ రెడ్డి, బషీర్, గోల్డ్ ఇస్మాయిల్, నిజాముద్దీన్,అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లిచి పండ్లను మీరు ఎప్పుడైనా తిన్నారా..? ఈ లాభాలు తెలిస్తే విడిచిపెట్టకుండా తింటారు..!



ఒకప్పుడు విదేశాలకు చెందిన రకరకాల పండ్లను తినాలంటే అవి కేవలం మనకు నగరాల్లోనే లభించేవి. కానీ ప్రస్తుతం అలాంటి పండ్లు గ్రామీణ ప్రాంతాల్లోనూ మనకు లభిస్తున్నాయి. అలాంటి పండ్లలో లిచి పండ్లు కూడా ఒకటి. ఇవి ప్రస్తుతం మనకు ఎక్కడ పడితే అక్కడ రహదారు పక్కన బండ్లపై దర్శనమిస్తున్నాయి. చూసేందుకు పింక్ లేదా ఎరుపు రంగులో ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. లోపల తెల్లని గుజ్జు, నల్లని విత్తనాలను కలిగి ఉంటాయి. అచ్చం క్రీమ్ లాంటి రుచి, మృదుత్వాన్ని ఈ పండ్లు కలిగి ఉంటాయి. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే లిచి పండ్లు మనకు ఎన్నో పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు సహాయం చేస్తాయి. లిచి పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు.అధిక మొత్తంలో విటమిన్ సి..లిచి పండ్లలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. రోజూ ఒక కప్పు లిచి పండ్లను తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం వరకు పొందవచ్చు. విటమిన్ సి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తెల్ల రక్త కణాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల రోగాలు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్దకం తగ్గేలా చేస్తుంది. పేగుల్లో ఆహారం కదలికలను సరి చేస్తుంది. దీంతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అలాగే మనం తినే ఆహారాల్లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది.వైరస్ ఇన్‌ఫెక్షన్లకు..లిచి పండ్లలో ప్రో ఆంథో సయనైడిన్స్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక లిచి పండ్లు సహజసిద్ధమైన యాంటీ వైరల్ ఔషధంగా పనిచేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల వైరస్ ఇన్‌ఫెక్షన్లను, వాటి కారణంగా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం వంటి వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో లిచిటానిన్ ఎ2 అనే సమ్మేళనం ఉంటుంది. ఇది వైరస్‌లను నాశనం చేస్తుంది. దీని వల్ల వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. లిచి పండ్లను తినడం వల్ల పొటాషియం, కాపర్ అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటే ఐరన్ అధికంగా లభించి రక్తం తయారవుతుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది.చర్మ సంరక్షణకు..లిచి పండ్లను తినడం వల్ల పొటాషియం అధికంగా లభించి శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడిన వారు ఈ పండ్లను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. పొటాషియం కారణంగా రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. లిచి పండ్లు చర్మానికి సైతం ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధిక మొత్తంలో లభిస్తాయి. దీంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మం కాంతివంతంగా మారేలా చేస్తుంది. చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతుంది. వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. యవ్వనంగా కనిపిస్తారు. లిచి పండ్లను తినడం వల్ల అధికంగా ఉన్న బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలోని ఫైబర్ బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. ఇలా ఈ పండ్లను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

## చిన్నారులకు రోజూ బాదంపప్పును పెట్టడం వల్ల వారికి కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!



చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని, వారు రోజూ పౌష్టికాహారం తీసుకోవాలని, చదువుల్లోనూ రాణించాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. అయితే చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు ఎలాంటి ఆహారాలను వారికి ఇవ్వాలి అని తల్లిదండ్రులు చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. అందుకు పోషకాహార నిపుణులు ఒకే ఒక సమాధానం చెబుతున్నారు. అదేమిటంటే.. పిల్లలకు పోషకాలు లభించి వారు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ బాదం పప్పును పెడితే సరిపోతుందని వారు సూచిస్తున్నారు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి పెద్దలకే కాదు, పిల్లలకు కూడా అనేక లాభాలను అందిస్తాయి. బాదంపప్పును నీటిలో నానబెట్టి అనంతరం వాటి పొట్టు తీసి పిల్లలకు పెట్టాల్సి ఉంటుంది. దీంతో అవి సులభంగా జీర్ణం అవుతాయి. అనేక పోషకాలు వారికి చాలా సులభంగా లభిస్తాయి. బాదంపప్పును రోజూ పిల్లలకు వారి గుప్పెడు మోతాదులో పెడుతుంటే వారు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు. చదువుల్లోనూ రాణిస్తారు.ప్రతిభావంతులుగా మారుతారు.. బాదంపప్పును పిల్లలకు రోజూ పెట్టడం వల్ల వారి మెదడు పనితీరు మెరుగు పడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారి ఉత్సాహంగా ఉంటారు. రోజంతా చురుకుదనం ఉంటుంది. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. ప్రతి విషయాన్ని వారు సులభంగా నేర్చుకుంటారు. బాదంపప్పులో ఉండే ప్రోటీన్లు మెదడు కణాలకు మరమ్మత్తులు చేస్తాయి. ఈ పప్పులో ఉండే విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పిల్లల మెదడు పనితీరును మెరుగు పరిచి వారు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో అధికంగా ఉండే మెగ్నిషియం నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బాదంపప్పును పిల్లలకు రోజూ పెట్టడం వల్ల వారిలో ఐక్యూ లెవల్స్ పెరుగుతాయని, వారు ప్రతిభావంతులుగా మారుతారని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది.రోగ నిరోధక వ్యవస్థకు..బాదంపప్పులను పిల్లలు తినడం వల్ల వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. వారి మెదడు పనితీరు మెరుగు పడి జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. దీంతో వారు చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. బాదంపప్పులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ ఉంటాయి. అందువల్ల పిల్లలు ఈ పప్పును తింటే వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. ఈ పప్పులో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. పిల్లలకు రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్ లేదా సాయంత్రం స్నాక్స్ రూపంలో బాదంపప్పును ఇవ్వవచ్చు. ఈ పప్పును తింటే శరీరంలో కొవ్వు చేరదు. దీని వల్ల వారి బరువు నియంత్రణలో ఉంటుంది. అధిక బరువు పెరగకుండా చూసుకోవచ్చు.ఎముకల ఆరోగ్యానికి..బాదంపప్పును పిల్లలకు పెడితే వారి శరీర దారుఢ్యం పెరుగుతుంది. వారు చిన్నతనం నుంచి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారు. దీని వల్ల పెద్దయ్యాక అనేక రోగాలు రాకుండా చూసుకోవ చ్చు. బాదంపప్పులో ఉండే క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది. అందువల్ల ఈ పప్పును పిల్లలకు పెడితే వారి ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. చిన్న చిన్న దెబ్బలకు సైతం ఎక్కువ గాయం అవకుండా ఉంటుంది. అలాగే విరిగిన ఎముకలు సైతం త్వరగా అతుక్కుంటాయి. బాదంపప్పులో క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, విటమిన్ కె, ప్రోటీన్లు, కాపర్, జింక్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ చిన్నారులను ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతగానో సహాయం చేస్తాయి. కనుక బాదంపప్పును వారికి రోజూ పెడుతుంటే వారు ఆరోగ్యంగా ఉంటారు.

# ఆసుపత్రుల్లో జీరో దందా..?

**-ఫోన్ పేలు, గూగుల్ పేలు, అకౌంటు ట్రాన్స్ఫర్లు చెల్లవు అక్కడ**
**-నగదు కడితేనే వైద్యం, వైద్య పరీక్షలు**
**-వచ్చింది గర్భిణీలైన అవస్థలు పడాల్సిందే**
**-బెల్లంపల్లి చౌరస్తాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ తీరు ఇది**

**బెల్లంపల్లి :**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జీరో దందా విచ్చలవిడిగా నడుస్తున్నది. గవర్నమెంట్ కు ఐటీ (ఇన్కమ్ టాక్స్) చెల్లించకుండా ఉండేందుకు నగదు రూపంలో బిల్లులు తీసుకోవడం లేదు. డాక్టర్ ఓపీ మొదలు ఆసుపత్రిలో చేసే టెస్టులు, రాసే మందులు ఇలా అన్నింటికీ నగదు రూపంలో డబ్బులు చెల్లించాల్సిందే. ఫోన్ పే చేస్తాం.. గూగుల్ పే చేస్తాం అంటే అక్కడ నడవదు. ఎట్టి పరిస్థితుల్లో నగదు మాత్రమే చెల్లించాలి. లేదా వేరే ఆసుపత్రికైనా వెళ్లి చూపించుకోవాలి. చివరకు నిండు గర్భినీలైనా కనికరం ఉండదు. ఏటీఎం దగ్గరకు వెళ్లి నగదు తీసుకొని వచ్చి బిల్లులు చెల్లిస్తేనే వైద్యం అందుతుంది. లేని పక్షంలో వైద్య సేవలు ఉండవు. చివరకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలన్నా నగదు మాత్రమే తీసుకుంటారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు నరకం అనుభవించాల్సి వస్తున్నది. చేసేదేం లేక అప్పటికప్పుడు నగదు కోసం పరుగులు పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. మంగళవారం ఆసుపత్రికి వచ్చిన ఓ మహిళా డబ్బుల కోసం నానా యాతన అనుభవించాల్సి వచ్చింది. చివరకు జిల్లా కేంద్రంలో తనకు తెలిసిన బంధువులకు ఫోన్ చేయగా వాళ్లు వచ్చి నగదు చెల్లించి, వైద్యం చేయించుకొని వెళ్లాల్సి వచ్చింది.

**అంత పేరుండీ ఇదేం బుద్ధి..**

బెల్లంపల్లి చౌరస్తాలో ఉన్న ఈ ఆసుపత్రికి చుట్టుపక్కల మంచి పేరుంది. ఆసిఫాబాద్, గోదావరిఖని, పెద్దపల్లి తో పాటు మహారాష్ట్ర నుంచి కూడా రోగులు ఇక్కడికి వైద్యం కోసం వస్తారు. అంత ప్రాధాన్యం ఉన్న ఈ ఆసుపత్రిలో ఈ జీరో దందా ఏంటి అన్నది ప్రశ్నార్థకంగా మారింది. అంత మంచి పేరు ఉండి కేవలం నగదు మాత్రమే తీసుకోవడం వెనుక మరణం ఏమిటి అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తమనే నమ్ముకుని వస్తున్న రోగులపట్ల ఇంత దయలేని తీరు వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వానికి ఐటి కట్టకూడదన్న దురుద్దేశంతో.. పేరున్న భార్యాభర్తల అయిన డాక్టర్లు మేడం, సార్లు ఇలా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ఈ ఆసుపత్రిలో ఎన్ని డెలివరీలో జరుగుతున్నాయి.. ఎంత ఓపి ఉంది.. వాళ్లకు చేసిన టెస్టులు ఏమిటి.. ఇవన్నీ డిఎంహెచ్వో కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. ఈ వివరాలైన సరిగా పంపుతున్నారా.. లేకపోతే ఓపి కేసులను తక్కువ చేసి చూపిస్తున్నారా.. అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. లెక్కలు చూపించకూడదన్న దురుద్దేశంతో ఏవైనా కేసులు చూపించని పక్షంలో.. గర్భిణీలకు జరగడానికి జరిగితే.. దానికి బాధ్యులు ఎవరు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా డీఎంహెచ్వో కార్యాలయ సిబ్బంది వ్యవహారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నది.

# భారత తొలి విద్యాశాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**ఆదిలాబాద్ నవంబర్ 11:**భారత తొలి విద్యాశాఖ మంత్రిగా వినూత్న సంస్కరణలతో విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎనలేని కృషి చేశారని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, భారత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఆజాద్ హయాంలో విశ్వవిద్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, బాలిక విద్యను ప్రోత్సహించారని తెలిపారు. చదువు ప్రాముఖ్యతను తెలుపుతూ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. మహనీయుల ఆశయా లను స్ఫూర్తిగా తీసుకొని ఆచరించాలని



తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మనోభావాలు, విశ్వాసాలను గౌరవించి అమ్మవారి భవ్య మందిరాన్ని అదే ప్రదేశంలో నిర్మించాలి బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి డిమాండ్...!

**రామగుండము :**ఇటీవల సోలార్ ప్లాంట్ ప్రక్కన వాటర్ స్టోరేజ్ కోసం చిన్న చెరువును నిర్మించే పనుల సమయంలో పురాతన అమ్మవారి విగ్రహం బయటపడిన విషయం వెలుగు లోకి వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న హిందూ వాహిని కార్యకర్తలు రామగుండం బిజెపి ఇంచార్జ్‌కి సమాచారం అందించడంతొ...వారు హిందూ వాహిని ఆధ్వర్య లో నిన్నటి రోజున పూజా కార్యక్రమాలు నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..ఈరోజు ఎన్టిపిసి యాజమాన్యం మరియు సంబంధిత కాంట్రాక్టర్ హిందూ మనోభావాలను పక్కన పెట్టి, చట్ట విరుద్ధంగా జిల్లా కలెక్టర్, రెవెన్యూ లేదా పోలీస్ అధికారులకు తెలియజేయకుండానే అక్రమంగా విగ్రహాన్ని తరలించడం జరిగింది.ఈ చర్యపై తీవ్రంగా స్పందించిన బీజేపీ రామగుండం ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి గారు హిందూ మనోభావాలు, విశ్వాసాలను గౌరవించి అమ్మవారి భవ్య మందిరాన్ని అదే ప్రదేశంలో నిర్మించాలి"అని ఎన్టిపిసి వారిని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని NTPC యాజమాన్యం ప్రారంభదశలో అనేక గ్రామాల నివాస ప్రాంతాల భూములను కంపెనీ అవసరాల నిమిత్తం ఎన్టిపిసి కి అందజేయడం జరిగిందన్నారు.ఈ క్రమంలో ఫలితంగా ఎన్నో ఆలయాలు,చెరువులు,పుణ్యస్థలాలు కాలగర్భంలో కలిసిపోయాయని,అనేక గ్రామాలు తమ ఉనికిని కోల్పోవడం జరిగిందన్నారు... అమ్మవారి విగ్రహం వెలిసిన చోట తక్షణమే అమ్మవారి ఆలయం ఎన్టిపిసి యాజమాన్యం నిర్మించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ మరియు హిందూ సంఘాల నాయకులు గాండ్ల ధర్మపురి, ఇస్సంపెల్లి వెంకన్న, బండ సమ్మన్న, తన్నీరు రాకేష్, కాంతాల సంతోష్ రెడ్డి,అవాడ శ్రీకాంత్, ఈదునూరి వెంకటేష్,మేకల సదానందం,కొండపర్తి సంజీవ్‌కుమార్, ఈదుమారి చిరంజీవి,ఆరెందుల రవీందర్,పల్లె వంశీ, హనుమాండ్ల వెంకటేష్,సాహు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుళ్ల నేపథ్యంలో రామగుండం పోలీసుల అప్రమత్తం




## కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు

**రామగుండం నవంబర్ 11:**ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటనతో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అప్రమత్త పరిస్థితులు నెలకొన్నాయి. కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ బృందాలు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశాయి. గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి పరిధుల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రధాన చౌరస్తాలు, మార్కెట్ ప్రాంతాలు వంటి చోట్ల బాంబు స్క్వాడ్, జాగిలాల సాయంతో వాహనాలు, సామాన్లను జాగ్రత్తగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, వదిలివేయబడిన వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు అడుగడుగునా నాకబందీలు నిర్వహిస్తూ ప్రజలకు భద్రతా భరోసా కల్పించారు.

ఈ విస్తృత తనిఖీల్లో డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, బాంబు స్క్వాడ్ సభ్యులు, జాగిలాల బృందాలు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా తనిఖీలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.


# శ్రేయాస్ అయ్యర్ ఆక్సిజన్ 50కి పడిపోయింది



ముంబై : ఇండియన్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. డైవింగ్ చేస్తూ క్యాచ్ అందుకోబోయిన అయ్యర్‌కు గాయమైంది. దీంతో అతని స్ప్లీన్ భాగంలో తీవ్ర స్థాయిలో రక్త స్రావం అయ్యింది. సిడ్నీ ఆస్పత్రిలో చికిత్స తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. అతను కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని భావిస్తున్నారు. అయితే దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు అతను దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి.అయ్యర్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు చాలా సమయం పడుతుందని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ప్రమాదం జరిగిన తర్వాత శ్రేయాస్ తీవ్ర స్థాయిలో ఇబ్బందిపడ్డాడు. ఆ సమయంలో అతని ఆక్సిజన్ 50కి పడిపోయినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతను కనీసం పది నిమిషాలు కూడా నిలబడలేకపోయాడని చెప్పారు. అతను పూర్తిగా బ్లాకౌట్‌కు గురయ్యాడని, మళ్లీ సాధారణ స్థాయికి వచ్చేందుకు చాలా సమయం పట్టిందని ఒకరు వెల్లడించారు.ఆస్ట్రేలియా సిరీస్‌లో అయ్యర్ రెండు వన్డేల్లో 72 రన్స్ చేశాడు. అడిలైడ్ వన్డేలో రోహిత్ శర్మతో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. శ్రేయాస్ త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మిడిల్ ఆర్డర్‌లో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్‌కు అతను అండగా ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఏడాది ఆడిన 11 వన్డేల్లో అయ్యర్ 49 సగటుతో 496 రన్స్ చేశాడు.

# షమీ భవిష్యత్ దారెటో సీనియర్ పేసర్ ఫిట్‌నెస్‌పై సందేహాలు

న్యూఢిల్లీ : భారత సీనియర్ స్పీడ్‌స్టర్ మహమ్మద్ షమీ పునరాగమనంపై సందిగ్ధత కొనసాగుతూనే ఉన్నది. గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీ తర్వాత తిరిగి జట్టులోకి రాలేకపోయిన షమీ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్ తరఫున రంజీల్లో ఆడుతున్నాడు. ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడిన షమీ 15.53 సగటుతో 15 వికెట్లు పడగొట్టాడు. స్వదేశం వేదికగా త్వరలో దక్షిణాఫ్రికాతో మొదలయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో షమీకి చోటు లభించలేదు. ఓవైపు తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటూ 35 ఏండ్ల షమీ రంజీల్లో వికెట్ల వేట కొనసాగిస్తున్నా.జాతీయ సెలెక్టర్ల నమ్మకాన్ని మాత్రం చూరగొన లేకపోతున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ సందర్భంగా కాలి మడమ గాయానికి గురైన షమీ చాలా రోజుల పాటు జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలో వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్ టోర్నీలో కూడా ఆడలేకపోయాడు. మార్చిలో జరిగిన దుబాయ్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీ నాటికి అందుబాటులోకి వచ్చిన షమీ..ఎడారి నగరంలో పిచ్‌లపై అంతగా ప్రభావం చూపించలేకపోయాడు. 12 ఏండ్ల తర్వాత చాంపి యన్స్ ట్రోఫీని ముద్దాడిన టీమ్‌ఇండియాలో సభ్యుడిగా ఉన్న షమీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఈ సీనియర్ పేసర్ గైర్హాజరీలో ఓవైపు టెస్టుల్లో ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ లాంటి యువ బౌలర్లు అవకాశాలను అందిపు చ్చుకున్నారు. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు జరిగిన పరిణామాలు షమీ రీఎంట్రీ ఆలస్యానికి ప్రధాన కారణ ంగా కనిపిస్తున్నాయి. గాయం నుంచి కోలుకున్న తర్వాత మునుపటి తరహాలో వేగంగా బౌలింగ్ చేయలేకపోతున్న ఈ బెంగాల్ స్పీడ్‌స్టర్ మ్యాచ్ ఫిట్‌నెస్ విషయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ సీజన్‌లో బెంగాల్‌కు ఆడుతున్న షమీ వికెట్లు తీస్తున్నా. విరామం లేకుండా బౌలింగ్ వేయలేకపోతున్నాడు. నాలుగు ఓవర్లు వేసి బ్రేక్ తీసుకుంటున్న షమీకి ఫిట్‌నెస్ సమస్య ప్రతిబంధకంగా మారింది.ఇదిలా ఉంటే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులకు ముందు షమీని పరిశీలించాలనుకున్న బీసీసీఐ సెలెక్టర్లు ఇంగ్లండ్ లయన్స్‌తో సన్నాహక మ్యాచ్‌లు ఆడమన్నట్లు



తెలిసింది. 'ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు సన్నాహక మ్యాచ్ ద్వారా షమీ స్థానంపై ఓ అంచనాకు రావాలనుకు న్నాం. ఇందుకోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ సభ్యులతో పాటు బెంగళూ రులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వాళ్లు షమీని నిరంతరాయంగా సంప్రది ంచారు. కానీ అతని వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అప్పటికే సిరీస్‌లో బుమ్రా పూర్తి స్థాయిలో ఆడలేడన్న విషయం తెలిసిన తర్వాత షమీ వైపు మొగ్గుచూపాలనుకున్నాం. కానీ నిరాశే ఎదురైంది. మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం మరింత సమయం కావాలని షమీ తెలుపడంతో మిగతా బౌలర్ల వైపు దృష్టి సారించాం. షమీతో ఎలాంటి చర్చ జరుగలేదనేది అబద్ధం. టెస్టులకు అతని ఫిట్‌నెస్ సరిపోతుందా అన్న దానిపై స్పోర్ట్స్ సైన్స్ టీమ్‌తో పాటు మెడికల్ రిపోర్ట్‌లను పరిగణనలోకి తీసుకున్నాం. కఠినమైన అంతర్జాతీయ క్రికెట్‌కు అతని శరీరం సహకరిస్తుందా అనేది ఆలోచించాం' అని బోర్డు అధికారి ఒకరు పేర్కొన్నారు.

# 7 టెస్టులు, 4 జట్లు డబ్ల్యూటీసీలో టీమిండియా టాప్ ప్లేస్ తేలేది అప్పుడే



2025%-%2027 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌కు రాబోయే రెండు నెలలు కీలకంగా మారనుంది. ఫైనల్ రేసులో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి అనేక జట్లు తహతహలాడుతున్నాయ్. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్.. అలాగే ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య జరిగే యాషెస్ సిరీస్ ఈ సైకిల్ దిశను పూర్తిగా మార్చనున్నాయి.అగ్రస్థానంలో ఆస్ట్రేలియా.ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్లు సంపాదించింది. ఇప్పటిదాకా ట్రావిస్ హెడ్(224 పరుగులు), మిచెల్ స్టార్క్(15 వికెట్లు) అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. నవంబర్ 21 నుంచి ప్రారంభమయ్యే యాషెస్ సిరీస్ ఇప్పుడు ఆస్ట్రేలియాకు అసలైన పరీక్ష. గత రెండు స్వదేశీ యాషెస్ సిరీస్‌లను 40తో గెలుచుకున్న కంగారూలు.. మళ్లీ అదే జోరు కొనసాగించాలని ఉవ్విళ్ళూరుతున్నారు. భారత్ దక్షిణాఫ్రికా తదుపరి సవాల్‌ఏడు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో 61.90 శాతం పాయింట్లతో.. డబ్ల్యూటీసీలో భారత్ మంచి ఆరంభాన్ని ఇచ్చింది. ఇక ఇండియా తరపున శుభ్‌మాన్ గిల్(946 పరుగులు), మహమ్మద్ సిరాజ్ (33 వికెట్లు) మెరిశారు. ఇప్పుడు భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే సిరీస్ కీలకం కానుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనలు జరగనున్నాయి. ఇవి జట్టును ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి.కాగా, దక్షిణాఫ్రికా రెండు టెస్టుల్లో ఒకటి గెలిచింది. ప్రస్తుతం 50 శాతం పాయింట్లను కలిగి ఉంది. టోనీ డి జోర్జీ(175 పరుగులు), సైమన్ హార్మర్ (13 వికెట్లు) టాప్ స్కోరర్లు. భారత్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ వారికి పెద్ద అవకాశం అని చెప్పొచ్చు. ఇక సఫారీలు ఆ తర్వాత శ్రీలంకలో పర్యటిస్తారు.

# ఎవరిపైనా కుట్ర చేయడం లేదు డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా ఓకే

టీ20ల్లో భారత జట్టు బెంచ్ బలం గట్టిగానే ఉన్నా ఆస్ట్రేలియా పర్యటనలో వారిని ఉపయోగించుకోలేదనేది వాస్తవం. వరుసగా విఫలమవుతున్నా సరే వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు, పేసర్ హర్షిత్ రానాకు ఎక్కువ అవకాశాలివ్వడం తీవ్ర దుమారం రేపింది. కోచ్ గౌతం గంభీర్ ఉద్దేశపూర్వకంగానే కొందరికి వంత పాడుతున్నారని, మ్యాచ్ విన్నర్లపై కుట్ర పన్నుతున్నారనే వార్తలు వైరలయ్యాయి. తనను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఈ విమర్శలపై కోచ్ గౌతీ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగియడంతో నోరు విప్పిన అతడు.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని పేర్కొన్నాడు.రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత కోచ్ పదవికి ఎంపికైన గౌతం గంభీర్ మొదటి నుంచి తన నిర్ణయాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటలో తుది జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపాడని పలువురు అతడిని దుయ్యబట్టారు. అయితే.. తానేమీ ఉద్దేశపూర్వకంగా కొందరు ఆటగాళ్లను బెంచ్ మీద కూర్చోబెట్టడం లేదని చెబుతున్నాడు గంభీర్. 'స్క్వాడ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడం శుభపరిణామం. కానీ, కొందరు లేనిపోనివి



అంటగడుతుంటారు. అవేమీ నేను పట్టించుకోను. సహాయక సిబ్బంది గొప్పగా పని చేస్తున్నారు. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం స్నేహపూర్వకంగా, పారదర్శకంగా ఉంది. నేను ఎప్పుడూ ఇలాంటి డ్రెస్సింగ్ రూమ్‌నే కోరుకుంటా' అని గంభీర్ వెల్లడించాడు.


# ఐదేళ్ల ముందుగానే టార్గెట్ రీచ్ అయిన ఇండియా



భారతదేశంలో బొగ్గు ఉత్పత్తిని నెమ్మదించింది. దీనికి ప్రధానంగా దేశంలో అపారమైన బొగ్గు నిల్వలు, విద్యుత్ డిమాండ్ తగ్గడం కారణం. ఈ మార్పుకు అనుకూలమైన వాతావరణం, గ్రీన్ ఎనర్జీ పెరుగుతున్న ఆధిపత్యం కారణమని చెప్పవచ్చు, ఇది దేశం క్లీన్ ఎనర్జీకి మారడానికి ఒక ముఖ్యమైన సంకేతం.20.5 లక్షల టన్నుల బొగ్గు.ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం సుమారు 100 మిలియన్ టన్నుల (100 మిలియన్ టన్నుల) బొగ్గు భూగర్భంలో ఉంది. ఇంకా దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు 21 రోజులకు పైగా బొగ్గు నిల్వలను కలిగి ఉన్నాయి. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి కోసం రోజుకు సుమారు 2.05 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగిస్తున్నారు. ఈ సంవత్సరం గరిష్ట విద్యుత్ డిమాండ్ అంచనా కంటే తక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తి పెరగడం, దీర్ఘకాలిక రుతుపవనాలు దీనికి ప్రధాన కారణం. వర్షపాతం ఉష్ణోగ్రతలను చల్లబరిచింది, థర్మల్ పవర్ అవసరాన్ని తగ్గించింది.


విద్యుత్ డిమాండ్ అంచనా కంటే తక్కువగా ఉంది2025 లో కేంద్ర విద్యుత్ అథారిటీ గరిష్ట విద్యుత్ డిమాండ్ 277 గిగావాట్ల గా ఉంటుం దని అంచనా వేసిన వాస్తవం నుండి ఈ మార్పు పరిమాణం స్పష్టంగా తెలుస్తుంది. అయితే వాస్తవ డిమాండ్ 240, 245 %+ఔ% మధ్య పడి పోయింది, ఇది ఊహించిన దానికంటే చాలా తక్కువ. ఇది దేశ ఇంధన ప్రకృతి దృశ్యంలో వేగవంతమైన మార్పును ప్రదర్శిస్తుంది. ఇంకా విద్యుత్ ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకున్న సహజ వాయువు వాడకాన్ని దశలవారీగా తగ్గించాలని కూడా ప్రభుత్వం ప్రణాళిక వేసింది. ఈ చర్య దేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది, కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.5 ఏళ్ల ముందే.బొగ్గు ఆధారపడటాన్ని తగ్గించడం భారతదేశ గ్రీన్ ఎనర్జీ విప్లవంతో నేరుగా ముడిపడి ఉంది. దేశం తన ఇంధన ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. జూలైలో భారతదేశం శిలాజేతర ఇంధన వనరుల నుండి మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 50 శాతాన్ని సాధించింది. పారిస్ ఒప్పందం ప్రకారం నిర్దేశించిన గడువు కంటే ఐదు సంవత్సరాల ముందుగానే ఈ లక్ష్యాన్ని సాధించారు. గత దశాబ్దంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యం విస్ఫోటనం చెందింది, ఐదు రెట్లు ఎక్కువ పెరిగింది. ఇది 2014లో 35 గిగావాట్ల నుండి అక్టోబర్ 2025 నాటికి 197 గిగావాట్లకు (పెద్ద జల ప్రాజెక్టులను మినహాయించి) పెరిగింది.2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటికి 169.40 పునరుత్పాదక ప్రాజెక్టులు జరుగుతున్నాయి. 65.06 కోసం టెండర్లు ఇప్పటికే జారీ చేయబడ్డాయి. నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ () ప్రకారం భవిష్యత్ వృద్ధి అనేక కొత్త చొరవల నుండి వస్తుంది. వీటిలో రాజస్థాన్, గుజరాత్, కర్ణాటకలలో పెద్ద హైబ్రిడ్, %=ుజ% (రౌండ్-ది-క్లాక్) విద్యుత్ ప్రాజెక్టులు, ఆఫ్‌షోర్ విండ్, పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అదనంగా సూర్యఘర్, వంటి పథకాలు గ్రామాల్లో సౌం శక్తిని ప్రోత్సహిస్తున్నాయి. పారిశ్రామిక రంగాన్ని కాలుష్య రహితంగా మార్చడంలో గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

# 9 క్యారెట్ల బంగారంలో వెండి, రాగి కలుపుతారని




బంగారం ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు సామాన్యులకు అందుబాటులో లేవు. 24-క్యారెట్, 22-క్యారెట్ బంగారు ఆభరణాల అధిక ధర చాలా మందికి రోజువారీ ఉపయోగం కోసం అందుబాటులో లేకుండా పోయింది. ఈ పరిస్థితిలో 9-క్యారెట్ బంగారం సరసమైన, ఆకర్షణీయమైన ఎంపికగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వం ఇటీవల 9-క్యారెట్ బంగారం, హాల్‌మార్కింగ్‌ను ఆమోదించింది. ఇది అధికారికంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (హాల్‌మార్కింగ్ వ్యవస్థలో భాగంగా చేస్తుంది. కాబట్టి 9-క్యారెట్ బంగారం అంటే ఏమిటి? దానిలో ఎంత శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది? ప్రభుత్వం హాల్‌మార్కింగ్‌కు ఆమోదం ఇవ్వడం ఆభరణాల మార్కెట్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..9 క్యారెట్ల బంగారంలో 37.5 శాతం బంగారం మాత్రమే ఉంటుంది. మిగిలిన 62.5 శాతం వెండి, రాగి వంటి లోహాలతో తయారు చేస్తారు. ఇది దానిని బలంగా, మన్నికగా చేస్తుంది. దీని నగలు తేలికైనవి కాబట్టి ఇది రోజువారీ ధరించడానికి సురక్షితం. 22 క్యారెట్ల బంగారు నగలు ఖరీదైనవిగా అనిపించవచ్చు, కానీ 9 క్యారెట్ల బంగారు నగలు సరసమైనవి. యువతరం, ట్రెండీ ఆభరణాలను ఇష్టపడే వారు ఇప్పుడు దీనిని తమ ఫ్యాషన్ శైలిలో చేర్చుకుంటున్నారు. ఆభరణాలలో బంగారం స్వచ్ఛత, నాణ్యతను ధృవీకరించడం హాల్‌మార్కింగ్ ఉద్దేశ్యం. %దీ×ూ% కింద నిర్వహించబడే హాల్‌మార్కింగ్ వ్యవస్థ, వినియోగదారులకు వారి ఆభరణాలలో బంగారం ప్రమాణాలకు అనుగుణంగా ఉందని హామీ ఇస్తుంది. హాల్‌మార్కింగ్ ప్రతి వస్తువుకు %దీ×ూ% లోగో, బంగారు స్వచ్ఛత గ్రేడ్ (ఉదా., 375), ప్రత్యేకమైన 6-అంకెల కోడ్‌ను అందిస్తుంది. ఇది వినియోగదారులను కల్తీ నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొనుగోలులో పారదర్శకతను అందిస్తుంది.ప్రభుత్వం హాల్‌మార్కింగ్‌కు ఆమోదం తెలపడం వల్ల 9 క్యారెట్ల బంగారం విశ్వసనీయత పెరిగింది. ముఖ్యంగా మొదటిసారి బంగారం కొనుగోలు చేసేవారు లేదా రోజువారీ దుస్తులు ధరించడానికి తేలికైన, ఫ్యాషన్ ఆభరణాలను కోరుకునేవారు దీన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ఇది ఎగుమతి మార్కెట్‌లో భారతీయ ఆభరణాలను పోటీతత్వంతో కూడుకున్నదిగా చేస్తుంది. బంగారం ధరల పెరుగుదల కారణంగా, యువతరం తేలికైన, ఆధునిక ఆభరణాలను ఎంచుకుంటున్నారు. చిన్న, తేలికైన నెక్లెస్‌లు, పెండెంట్‌లు, బ్రాస్‌లెట్‌లు, చెవిపోగులలో 9 క్యారెట్ల బంగారం వాడకం వేగంగా పెరుగుతోంది. ఖరీదైనది అయినప్పటికీ ఈ ఆభరణాలు బడ్జెట్‌కు అనుకూలమైనవి, రోజువారీ దుస్తులకు సురక్షితమైనవిగా పరిగణించబడతాయి.

# లాభాలతో ప్రారంభమై నష్టాల్లోకి




సోమవారం ఓ మోస్తారు లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం కూడా అదే జోష్‌తో ప్రారంభమయ్యాయి. అయితే కాసేపటికే ఆరంభ లాభాలు ఆవిరై సూచీలు నష్టాల బాట పట్టాయి. వివిధ కంపెనీలు ప్రకటిస్తున్న త్రైమాసిక ఫలితాలు నిరాశజనకంగా ఉండడం, భవిష్యత్తు టార్గెట్‌ను కూడా తగ్గించడం వల్ల మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల వల్ల కూడా ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి.గత సెషన్ ముగింపు (83, 535)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:25 గంటల సమయంలో సెన్సెక్స్ 275 పాయింట్ల నష్టంతో 83, 259 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 83 పాయింట్ల నష్టంతో 25, 491 వద్ద కొనసాగుతోందిసెన్సెక్స్‌లో వోడాఫోన్ ఐడియా, పెర్సిస్టెంట్, అంబార్ ఎంటర్‌ప్రైజెస్, సోలార్ ఇండస్ట్రీస్, భారత్ డైనమిక్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, బ్రిటానియా, హడ్కో, ఏబీ క్యాపిటల్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 150 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 240 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.70గా ఉంది.

# నెఫ్రొకేర్ ఐపీవోకి గ్రీన్‌సిగ్నల్





రాష్ట్రానికి చెందిన ప్రముఖ డయాలసిస్ సేవల సంస్థ నెఫ్రొకేర్ హెల్త్ సర్వీసెస్ ఐపీవోకి మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడంతో రూ.353.4 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లు, వాటాదారులకు సంబంధించి మరో 1.2 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించనున్నది. షేర్లు హోల్డర్లలో భాగంగా ఇండియా ప్రైవేట్ ఈక్విటీ లిమిటెడ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, 360 వన్ స్పెషల్ ఆపర్చ్యూనిటీ ఫండ్-సిరీస్ 9, 360 వన్ స్పెషల్ ఆపర్చ్యూనిటీ ఫండ్-సిరీస్ 11 కంపెనీలకు చెందిన షేర్లను విక్రయించనున్నారు.ఐపీవో ద్వారా సేకరించిన నిధుల్లో రూ.129.1 కోట్లను నూతన డయాలసిస్ క్లీనిక్స్‌ను నెలకొల్పడానికి, మరో రూ.136 కోట్లను రుణాలను తిరిగి చెల్లించడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది. 2009లో ప్రారంభమైన సంస్థ తన డయాలసిస్ సెంటర్లను 500కి విస్తరించింది. దీంతోపాటు కమర్షియల్ రెన్యూబుల్ ఎలక్ట్రిసిటీ ప్రొవైడర్ క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ఐపీవోకి కూడా అనుమతినిచ్చింది. ఈ రెండు సంస్థలు కలిసి రూ.5,553 కోట్ల వరకు నిధులు సమీరించనున్నాయి. దీంట్లో క్లీన్ మ్యాక్స్ రూ.5,200 కోట్ల నిధులు సమీకరించనున్నది.


# ఒకప్పుడు నీళ్లు తాగి బతికింది ఇప్పుడు ఇండస్ట్రీలో తోప్



ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది.ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది.ప్రస్తుతం ఇండస్ట్రీలో ఆమె సెన్సేషన్. బుల్లితెరపై పలు సీరియల్స్ ద్వారా కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె ఇప్పుడు వెండితెరపై తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. 2002లో కిట్టీ పార్టీ అనే టెలివిజన్ ధారావాహికలో ఒక చిన్న పాత్రతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు సహాయక పాత్రలలో కనిపించింది.చివరకు నిర్మాత ఏక్తా కపూర్ తెరకెక్కించిన ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. తక్కువ సమయంలోనే హిందీలో పలు స్టార్స్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. కార్తీక్ ఆర్యన్ సరసన 'ప్యార్ కా పంచనామా' చిత్రంలో నటించి ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది.చివరకు నిర్మాత ఏక్తా కపూర్ తెరకెక్కించిన ఓ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. తక్కువ సమయంలోనే హిందీలో పలు స్టార్స్ సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. కార్తీక్ ఆర్యన్ సరసన 'ప్యార్ కా పంచనామా' చిత్రంలో నటించి ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది.ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలన్నీ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆమె నటించిన డ్రీమ్ గర్ల్ మూవీ రూ.200 కోట్లు వసూలు చేసి 2019 లో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఆమె మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ నుస్రత్ భరుచా.ఆ తర్వాత ఆమె నటించిన చిత్రాలన్నీ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆమె నటించిన డ్రీమ్ గర్ల్ మూవీ రూ.200 కోట్లు వసూలు చేసి 2019 లో అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఆమె మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ నుస్రత్ భరుచా.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కుటుంబంలో తానే ఏకైక సంపాదకురాలిని అని, తన కళాశాల రోజుల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపింది. రోజుకు కేవలం 8 రూపాయలు ఖర్చు చేసి, నీళ్లు తాగుతూ బతికానని చెప్పుకొచ్చింది. "కెరీర్ తొలినాళ్లల్లో ఒక నెలలో ఎంత ఖర్చు చేయాలో అని ముందే నిర్ణయించుకున్నాను. నా ముఖ్యమైన అవసరాల తర్వాత మరోసారి కొనుగోలు చేయడం లేదా పొదుపు చేయడం చేశాను అని చెప్పుకొచ్చింది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కుటుంబంలో తానే ఏకైక సంపాదకురాలిని అని, తన కళాశాల రోజుల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపింది. రోజుకు కేవలం 8 రూపాయలు ఖర్చు చేసి, నీళ్లు తాగుతూ బతికానని చెప్పుకొచ్చింది. "కెరీర్ తొలినాళ్లల్లో ఒక నెలలో ఎంత ఖర్చు చేయాలో అని ముందే నిర్ణయించుకున్నాను. నా ముఖ్యమైన అవసరాల తర్వాత మరోసారి కొనుగోలు చేయడం లేదా పొదుపు చేయడం చేశాను అని చెప్పుకొచ్చింది.నా తండ్రి వ్యాపారంలో మోసపోయిన తర్వాత నా ప్రపంచాన్ని మార్చుకున్నాను. ఆ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు చూశాము. డబ్బు ఖర్చు చేయడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కాలేజీ రోజుల్లో 5 సంవత్సరాలలో కేవలం 100 మాత్రమే ఖర్చు చేశాను. రోజుకు రూ.8 ప్రయాణం కోసమే ఖర్చు చేశాను. కాలేజీలో ఉచిత నీళ్లు.. నాకు ఆకలిగా ఉన్నప్పుడు నీళ్లే తాగేదాన్ని" అంటూ చెప్పుకొచ్చింది. నా తండ్రి వ్యాపారంలో మోసపోయిన తర్వాత నా ప్రపంచాన్ని మార్చుకున్నాను. ఆ సమయంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు చూశాము. డబ్బు ఖర్చు చేయడంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కాలేజీ రోజుల్లో 5 సంవత్సరాలలో కేవలం 100 మాత్రమే ఖర్చు చేశాను. రోజుకు రూ.8 ప్రయాణం కోసమే ఖర్చు చేశాను. కాలేజీలో ఉచిత నీళ్లు.. నాకు ఆకలిగా ఉన్నప్పుడు నీళ్లే తాగేదాన్ని" అంటూ చెప్పుకొచ్చింది.

# ఎంగేజ్మెంట్‌లో నెక్లెస్ ధరించడంపై ట్రోల్స్






టాలీవుడ్ యంగ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా నయనిక అనే అమ్మాయితో ప్రేమలో ఉన్న శిరీష్.. ఇటీవలే పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్నారు. ఇరు కుటుంబాలు, సన్నిహితులు, బంధువుల సమక్షంలో ఇద్దరి ఎంగేజ్మెంట్ వేడుక గ్రాండ్ గా జరిగింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ దంపతులు, వరుణ్ తేజ్ దంపతులు, మెగాస్టార్ చిరంజీవి, నాగబాబు, నితిన్, సాయి ధరమ్ తేజ్ వంటి స్టార్స్ అందరూ అల్లు శిరీష్ నిశ్చితార్థ వేడుకలో సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇక్కడి వరకు బాగానే ఉంది.. కానీ నిశ్చితార్థంలో శిరీష్ లుక్ పై అందరి దృష్టి పడింది. అందుకు కారణం ఈ వేడుకలో అతడు నెక్లెస్ ధరించడమే.హీరోయిన్.. క్రేజ్ మాములుగా ఉండదు..నిశ్చితార్థ వేడుకలో అల్లు శిరీష్ నెక్లెస్ ధరించి కనిపించారు. దీంతో అతడి లుక్స్ పై సోషల్ మీడియాలో భారీగానే ట్రెల్స్ జరిగాయి. అబ్బాయిలు నెక్లెస్ ధరించడం ఏంటని కొందరు విమర్శలు గుప్పించారు. ఇక మరికొందరు మాత్రం శిరీష్ ఫోటోలతో మీమ్స్, ట్రోల్స్ చేస్తూ నెట్టింట పెద్ద చర్చే చేశారు. అయితే తాజాగా తనపై వచ్చిన మీమ్స్, ట్రోల్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యారు శిరీష్. చారిత్రక ఆధారాలను చూపిస్తూ తనదైన శైలిలో విమర్శలకు చెక్ పెట్టారు.తన ట్విట్టర్ ఖాతాలో శిరీష్ స్పందిస్తూ.. "మన తెలుగు మీమ్స్ చాలా సరదాగా ఉన్నాయి. చోకర్లను మన భారతీయ మహారాజులు, మొఘలులు కూడా ధరించారు. పూర్వకాలంలో రాజులు అందరూ చోకర్లు పెట్టుకునేవారు" అంటూ అప్పట్లో రాజులు ధరించిన నెక్లెస్ ఫోటోలనూ షేర్ చేశారు. అలాగే " నెక్లెస్ కే ఇలా అయిపోతే.. పెళ్లికి వడ్డాణం పెట్టుకుంటే ఏమైపోతారో" అంటూ మరోసారి ఫన్నీ మీమ్ షేర్ చేశారు. ప్రస్తుతం శిరీష్ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

## కుర్ర హీరోయిన్స్‌కు గట్టి పోటీ ఇస్తున్న ప్రియమణి

8 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. 18 ఏళ్ల వయసులోనే నటిగా సినీప్రయాణాన్ని స్టార్ట్ చేసింది. 2003లో ఎవరే అతగాడు సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2007లో తమిళ చిత్రం పరుత్తివీరన్‌లో ఉత్తమ నటిగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఇక మణిరత్నం దర్శకత్వం వహించిన రావణ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.అయితే కొన్నాళ్లు తెలుగులో బిజీ హీరోయిన్ గా మారిన ప్రియమణి 2013లో వచ్చిన చెన్నై ఎక్స్ ప్రెస్ చిత్రంలో కనిపించింది. ఇందులో షారుఖ్ ఖాన్ తో కలిసి 1234 అనే స్పెషల్ సాంగ్ తో ఇరగదీసింది. అప్పట్లో ఈ సాంగ్ సెన్సేషన్ అయ్యింది. ఆ తర్వాత ది ఫ్యామిలీ మ్యాన్, ఆర్టికల్ 370 వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులతో ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది.2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. 2017లో ప్రియమణి ఈవెంట్ మేనేజర్ నుండి సినిమా డైరెక్టర్‌గా మారిన ముస్తఫా రాజ్‌ను వివాహం చేసుకుంది. తాను మతాంతర వివాహం చేసుకోవడం వల్ల తనకు అనేక బెదిరింపులు వచ్చాయని తెలిపింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న ఆమె ఆ తర్వాత బుల్లితెరపైకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తుంది. ఆమె చివరిగా నటించిన సినిమా 'ఆఫికల్ ఆన్ డ్యూటీ' ఫిబ్రవరి 20, 2025న విడుదలైంది. ఇందులో కుంచాకో బోబన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక ఇప్పుడు ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్ లో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది చీరకట్టులో నెటిజన్స్ మతి పోగొడుతుంది. తాజాగా మరోసారి చీరకట్టులో అదరగొట్టింది ఈ అమ్మడు.




# సంచారి .. సంచారి.. సాహసమే తన దారి.. శృతిహాసన్ అదరగొట్టేసింది




దర్శకధీరుడు రాజమౌళి ప్రమోషన్స్ లో దిగనంతవరకే.. ఒక్కసారి అడుగుపెట్టాడా ఎక్కడ చూసినా ఆయన సినిమా గురించే మాట్లాడుకోనేలా చేస్తాడు. ఇక రెండేళ్లుగా 29 నుంచి ఒక్క అప్డేట్ అయినా ఇవ్వండి అని ఫ్యాన్స్ ఎంత బతిమాలినా జక్కన్న కరగలేదు. ఇప్పుడు సమయం వచ్చింది. ఇక ఒకరు అడగాల్సిన పని లేదు. ఒకదాని తరువాత ఒకటి అప్డేట్స్ తో ఉక్కిరి బిక్కిరి అడగకుండా చేసేస్తున్నాడు.సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో 9 తెరకెక్కుతున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ గా నటిస్తున్నాడు. ఇప్పటికే పృథ్వీరాజ్ కుంభా అనే పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇక ఎప్పుడెప్పుడు ఈ గ్లోబ్ ట్రాటర్ టైటిల్ వస్తుందా.. ? ఆ ఈవెంట్ ఎప్పుడు జరుగుతుందా.. ? అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. ఎట్టకేలకు నవంబర్ 15 న రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ జరుగుతుంది. ఈ ఈవెంట్ లోనే టైటిల్ తో పాటు మహేష్ బాబు లుక్ ను కూడా రిలీజ్ చేయనున్నారు.ఇక ఈ ఈవెంట్ డేట్ వచ్చేలోపే జక్కన్న హైప్ తో అభిమానులను చంపేస్తున్నాడు. ఇప్పటికే కుంభా పోస్టర్ తో రచ్చ చేసిన జక్కన్న తాజాగా గ్లోబ్ ట్రాటర్ థీమ్ సాంగ్ ను రిలీజ్ చేశాడు. కీరవాణి సంగీతం అందించిన ఈ ఆడియో సాంగ్ ను హీరోయిన్ శృతి హాసన్ ఆలపించడం మరింత విశేషంగా మారింది. గ్లోబ్ ట్రాటర్ అంటే ఏంటి..? సినిమాలో మహేష్ క్యారెక్టర్ ఏంటి అనేది లిరిక్స్ లో స్పష్టంగా తెలుస్తోంది. కాలాన్నే శాసిస్తూ ప్రతిరోజు పరుగేలే.. వేగాన్నే శ్వాసిస్తూ పెనుగాలే తిరిగేలే.. ఖండాలే దాటేస్తూ ఖగరాజై వాలే.. హీరో ఒక సంచారి అని చెప్పుకొచ్చారు. అసలు ఈ సాంగ్ కు శృతి హాసన్ వాయిస్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అయితే .. కీరవాణి మ్యూజిక్ తో అదరగొట్టేశాడు అని చెప్పొచ్చు. ప్రస్తుతం ఈ సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.


# తప్పుకున్న సురేశ్ బాబు

## 'ఈన్ ఈ రిపీట్' మరింత ఆలస్యం



ఈ నగరానికి ఏమైంది' కల్ట్ మూవీ అని కొందరు చెబుతున్నారు కానీ ఆ సినిమా ఫస్ట్ టైమ్ రిలీజ్ అయినప్పుడు ప్రతికూల ఫలితం లభించింది. అయితే నిదానంగా మూవీపై క్రేజ్ పెరిగింది. ఇక రీ-రిలీజ్ సమయానికి ఇది నిజంగానే కల్ట్ మూవీగా మారిపోయింది. మంచి ఓపెనింగ్స్ లభించాయి. ఈ స్థాయి ఓపెనింగ్స్ ఫస్ట్ టైమ్ రిలీజ్ కు వచ్చి ఉంటే ఎంతో బాగుండేదని దర్శకుడు తరుణ్ భాస్కర్ వాపోతుండేవాడు.'పెళ్ళిచూపులు' తర్వాత తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన 'ఈ నగరానికి ఏమైంది?' మేకింగ్ పరంగా డిఫరెంట్ మూవీ. యూత్ ను రిప్రజెంట్ చేసే పాత్రలను తరుణ్ భాస్కర్ బాగా డిజైన్ చేశాడు. ఊహకందని విధంగా రీ-రిలీజ్ లో వచ్చిన క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని 'ఈఎన్ఈ రిపీట్ ' పేరుతో 'ఈ నగరానికి ఏమైంది'కి సీక్వెల్ చేయాలని మేకర్స్ భావించారు. మొదటి చిత్రంలో నటించిన విశ్వక్ సేన్ (సాయి సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను మరోసారి మ్యాడ్ నెస్ ను క్రియేట్ చేయబోతున్నారంటూ ఈ యేడాది జూన్ 29న ఓ ప్రకటన ఇచ్చారు. ఈ సినిమాను ఎస్ ఒరిజినల్స్, సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై డి. సురేశ్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మిస్తున్నారని తెలిపారు.

# అదృష్టం అంటే నీదే భయ్యా



బిగ్ బాస్‌లో బిగ్ ట్విస్ట్.. హౌస్ లో ఈవారం అందరూ నామినేట్ అయ్యారు. ఒక్కరు తప్ప.. సోమవారం వచ్చిందంటే చాలు హౌస్ లో నామిషన్స్ షురూ అవుతాయి. ఇప్పటివరకూ జరిగిన నామినేషన్స్ ఒకెత్తు నిన్నటి ఎపిసోడ్ లో జరిగిన నామినేషన్స్ ఒకెత్తు.. ఏకంగా హౌస్ లో ఉన్న అందరూ నామినేట్ అయ్యారు. ఒక్కరు తప్ప.. నిన్నటి ఎపిసోడ్ లో హౌస్ మేట్స్ మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. కొంతమంది చెప్పిన పాయింట్స్‌నే మళ్లీ చెప్పి నామినేట్ చేస్తే మరికొంత మంది మాత్రం కొత్త కొత్త పాయింట్స్ తో నామినేట్ చేశారు. ప్రస్తుతం11 మంది సభ్యులున్నారు. ఇంకా ఆరు వారాల ఆట మాత్రమే మిగిలుంది. నిన్నటి ఎపిసోడ్‌లో ఏకంగా 10మంది నామినేట్ అయ్యారు. ఇక హౌస్‌మేట్స్ అందరినీ గార్డెన్ ఏరియాలో కూర్చోబెట్టి ఓ టైమర్ పెట్టాడు బిగ్ బాస్.. ప్రతి ఒక్కరూ ఒక్కరిని మాత్రమే నామినేట్ చేయాలి.. మీ నామినేషన్ కేవలం ఐదు నిమిషాల్లో పూర్తి చేయాలంటూ బిగ్‌బాస్ ట్విస్ట్ ఇచ్చాడు. అలాగే నామినేట్ అయిన వారు షవర్ కింద కూర్చోవాలి.. వారి పై బురద అవ్వడానికి ట్రై చేస్తున్నారు.. కానీ తనుజ కోసం మీరు వదిలేశారు అని చెప్పుకొచ్చాడు ఇమ్మూ. ఆ తర్వాత దివ్యని నామినేట్ చేసింది రీతూ.. కెప్టెన్సీ కంటెండర్ రేసులో సాయికి ఒకరిని తీసే ఛాన్స్ వస్తే ఫస్ట్ నిన్ను ఎలిమినేట్ చేయాలని అనుకున్నాడు.. కానీ నువ్వు అతన్ని మేనిపులేట్ అవసరం వచ్చినప్పుడు బాణాల్లా వాళ్లని వదులుతావ్.. అలానే గేమ్ విషయానికొస్తే ఓవర్ స్మార్ట్‌గా ఉన్నట్లు అనిపించింది.. అంటూ రీతూ పాయింట్ చెప్పింది. దాంతో దివ్య కూడా రీతూకి గట్టిగా ఇచ్చిపడేసింది. చెప్పినట్లు చేసేయడానికి వాళ్లందరూ చిన్న పిల్లలా.. అంటూ దివ్య కౌంటర్లు వేసింది.ఃనేట్ చేయాలని ట్రై చేసావ్.. ఇలా నువ్వు హౌస్ లో ఓ గ్యాంగ్ క్రియేట్ చేసుకొని నువ్వు చెప్పింది వాళ్లు చేయాలి అనుకుంటావ్..

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com